విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

శనివారం 23 ఆగస్టు 2025 8 పేజీలు

సీపీఐ రాష్ట్ర మహాసభలకు
విజయవాడ నుంచి భారీగా...

19 వాహనాల్లో తరలివెళ్తున్న పార్టీ శ్రేణులు

సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ వెల్లడి

విశాలాంధ్ర-విజయవాడ: నూరు వసంతాల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సందర్భంగా 23వ తేదీన జరిగే ప్రదర్శనలో పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. 24, 25 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభను కూడా విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. రాష్ట్ర రాజకీయాల్లో ఈ 28వ రాష్ట్ర మహాసభ నూతన అధ్యాయానికి నాందీ పలుకుతుందని స్పష్టం చేశారు. ప్రజాసమస్యలపై అలుపెరగని పోరాటానికి మడమ తిప్పని పోరాటానికి సంసిద్ధం అవుతుందని తెలిపారు. ఈ మహాసభలకు విజయవాడ నుంచి రైలు ద్వారా 500 మంది, మైలవరం నియోజకవర్గం నుంచి 10 బస్సులలో శ్రామిక జనం, తిరువూరు నుంచి 5 వాహనాలు, నందిగామ నుంచి 2 వాహనాలు, జగ్గయ్యపేట నుంచి 2 వాహనాల్లో ఒంగోలు ప్రదర్శనకు పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్తున్నారని తెలిపారు. బహిరంగ సభకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, తెలంగాణా పార్టీ నాయకులు, ఎమ్మెల్యే మానంనేని సాంబశివరావు తదితర జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు.

హక్కుల రికార్డును అందించే
స్వామిత్వ పథకం

కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర-పెడన : గ్రామీణ ప్రాంతంలో సమగ్ర ఆస్తి ధ్రువీకరణ పరిష్కారాన్ని అందించడం స్వామిత్వ పథకం లక్ష్యం అని, జాగ్రత్తలు పాటిస్తూ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్ తో కలిసి పెడన మండలం నేలకొండపల్లి, మడక గ్రామాలలో పర్యటించి స్వామిత్వ సర్వే పురోగతిని పరిశీలించారు. తొలుత ఆయన మండలంలో నేలకొండపల్లి గ్రామంలోని పంచాయితీ కార్యాలయంలో స్వామిత్వ సర్వేకు సంబంధించి సిబ్బంది నిర్వహిస్తున్న రిజిస్టర్లు, మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. సర్వేకు ముందు మిగతా 2 లో ...

చేతి వృత్తులవారికి
రుణాలు : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ పొందిన చేతి వృత్తుల అభ్యర్థులకు టూల్ కిట్స్ అందించడంతోపాటు అవసరమైన వారికి వ్యాపార సంస్థలు ఏర్పాటుకు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధ్యక్షతన డీఐఈపీసీ సమావేశం జరిగింది. సమావేశంలో ఏజెండా అంశాలపై జరిగిన చర్చ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటుకు సింగిల్ విండో ద్వారా అందించిన దరఖాస్తులను విత్ ఇన్ ఎస్ఎల్ఏలో మిగతా 2 లో ...

దేశానికే రోల్ మోడల్‌గా
నైపుణ్యం పోర్టల్ అభివృద్ధి

పోర్టల్ డెమోను పరిశీలించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్‌ను దేశానికే రోల్ మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్‌ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్‌ను అనుసంధానించాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్‌ను అభివృద్ధి చేయలేదని, రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు మిగతా 2 లో ...

జానపద కళారూపాలను ఆదరించాలి

విశాలాంధ్ర-తెనాలి : ఒకనాడు ఆబాల గోపాలాన్ని ఉర్రూతలూగించిన జానపద కళారూపాలు నేడు కనుమరుగైపోతున్నాయని వాటిని పరిరక్షించేందుకు ప్రభుత్వం, కళాసంస్థలు, సాహితీ వేత్తలు ముందుకు రావాలని ఇస్కఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సిహెచ్. శ్రీదేవి చెప్పారు. తెనాలి గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశహాలులో అభ్యుదయ కళాసమితి, ఇస్కఫ్ తెనాలి వారి సయుంక్త ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ జానపద కళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. సభకు సాహితీవేత్త లలితానంద ప్రసాద్ అధ్యక్షత మిగతా 2 లో ...

డేటా అప్‌లోడ్‌లో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: వివిధ శాఖలు, విభాగాల అంతర్గత పాలనా సామర్థ్యంతో పాటు నిర్ణయం తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) రూపొందించిన ఎంప్లాయి పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టమ్ (ఈపీటీఎస్) పోర్టల్‌లో సమాచారాన్ని ఎప్పటికప్పుడు నిక్షిప్తం చేయడంపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈపీటీఎస్ పోర్టల్‌లో సమాచారం అప్‌లోడ్ ప్రగతిపై కలెక్టర్ కలెక్టరేట్ సెక్షన్ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్లతో పాటు శాఖలవారీగా జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు డేటా అప్‌లోడ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు. జీవోలు, మెమోలు, మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

హక్కుల రికార్డును అందించే స్వామిత్వ పథకం

గ్రామసభలు నిర్వహించడంతో పాటు సంబంధిత ఇంటి యజమానికి నోటీసుల ద్వారా తెలియజేస్తున్నారా లేదా, సర్వేలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆయన అధికారులు, సిబ్బందిని ఆరా తీశారు. ఈ క్రమంలో మడక గ్రామ సచివాలయమును సందర్శించి సర్వే పురోగతిని పరిశీలించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ ఖచ్చితమైన సరిహద్దులతో సర్వే చేపట్టాలని క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ గ్రామ కంఠాల్లో ఇళ్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించడం స్వామిత్వ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. నేలకొండపల్లి గ్రామంలో ఇదివరకే సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సమయంలో క్షేత్రస్థాయిలో తలెత్తిన సమస్యలు, అందుకు అనుసరించిన విధి విధానాలు గురించి సంబంధిత అధికారులు, సిబ్బంది నుంచి వివరాలు తెలుసుకున్నామనారు. తద్వారా మిగతా గ్రామాలలో జరిగే సర్వేకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా పంచాయతీ అధికారి జే అరుణ, భూ రికార్డులు ల్యాండ్ సర్వే ఏడి జోషిలా, తహసిల్దార్ అనిల్, సర్వేయర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

చేతి వృత్తులవారికి రుణాలు : కలెక్టర్ నాగలక్ష్మి

సక్రమంగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ కు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసినందున పనులు వేగవంతం చేసి వెంటనే ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హ్యాండ్లూమ్ క్లస్టర్కు దేవాదాయశాఖను సమన్వయం చేసుకొని భూములను ఏపీఐఐసీకి బదలాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలు మేరకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వ్యాపార సంస్థల విస్తరణకు అవసరమైన రుణ సహాయం బ్యాంకుల ద్వారా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ లకు వివిధ ప్రోత్సాహకాలకు సంబంధించి 24 క్లెయిమ్ లకు రూ. 1,37,39,826 మంజూరు చేస్తూ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆమోదం తెలిపారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశానికే రోల్ మోడల్గా నైపుణ్యం పోర్టల్ అభివృద్ధి

న్యాక్, సీడాప్ను పోర్టల్తో అనుసంధానించనున్నట్లు అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్లో ఎన్రోల్ చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు, ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ డైరెక్టర్ కుమార పురుషోత్తం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా పాల్గొన్నారు.

జానపద కళారూపాలను ఆదరించాలి

వహించారు. శ్రీదేవి తన ప్రసంగంలో శ్రమైక జీవన సౌందర్యానికి అద్దంపట్టే శతాధిక జానపద కళారూపాలు తెలుగువారి కళాపిపాసను వాడవాడల చాటిన వైభవం చరిత్రలో కలిసిపోతుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో వున్న కళారూపాలు మరెక్కడాలేవన్నారు. బుర్రకథ, హరికథ, కోలాటం, భజనలు, పిట్టలదొర, చెంచులు, తోలుబొమ్మలాటలు, నెమలినృత్యం, పగటివేషాలు, తప్పెట గుళ్ళు, డప్పుల నృత్యాలు పల్లె సుద్దులు, గిరిజన నృత్యం, గంగిరెద్దు ఆటలు, ఒగ్గు కథ, యక్షగానం, కోయనృత్యం, కాళిమాత నృత్యం, ధింసా నృత్యం, లంబాడీ నృత్యం, లంబాడీ నృత్యం, ఇలా 150కిపైగా వున్నాయని చెప్పారు. జానపద కళారూపాల్లో సంగీతం సాహిత్యం నాట్యం, ఆహార్యం, కథాకథనంలో నూతనత్వం జత చేసి ఓ ముచ్చటైన కళారూపంగా రూపొందాయన్నారు. ఈ కళలను బ్రతికిస్తూ ముందు తరాల వారికి స్ఫూర్తి నివ్వాలన్నారు. అధ్యక్షత వహించిన లలితానందప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇప్పటికి కొన్ని జానపదాలు వున్నాయన్నారు. జాతీయ హరికథా, భాగవతారిణి బెజ్జంకి నాగమణి మాట్లాడుతూ హరికథను రాష్ట్ర రాష్ట్రేతరంగా ప్రదర్శిస్తున్నామన్నారు. ఆదరణ కూడా బాగానే వుందని చెప్పారు. కళలను బ్రతికించేందుకు పాఠశాల స్థాయి నుండి నేర్పించాలన్నారు. సభలో బొల్లిముంత కృష్ణ, వీణ, విజయలక్ష్మి, విజయదుర్గ తదితరులు మాట్లాడారు. సభానంతరం నాగమణి హరికథలో పలురంగాలను ప్రదర్శించారు. అంకమ్మతల్లి కోలాట దళం అత్తోట వారు, వసుధైక కుటుంబం బృందాల వారు కోలాట ప్రదర్శనలిచ్చారు.

డేటా అప్లోడ్లో నిర్లక్ష్యం వద్దు

సర్క్యులర్లు, నోటిఫికేషన్లు, లెటర్స్, యాక్ట్, విధానాల డాక్యుమెంట్లు, ప్రొసీడింగ్స్ ఇలా వివిధ రూపాల్లోని సమాచారాన్ని పోర్టల్లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం అనేది కనిపించకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సమాచారాన్ని అప్లోడ్ చేయాలని సూచించారు. పెండింగ్ అనేది ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఏవో ఎ.శ్రీనివాస్రెడ్డి, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సలీమ్, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారి రాజేష్, మినిస్టీరియల్ సెక్షన్ అధికారి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఐదవ శ్రావణ శుక్రవారం వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో చివరి శ్రావణ శుక్రవారం వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. పవిత్రమైన రోజున అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, సామూహిక ఉచిత కుంకుమార్చనలు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చివరి శ్రావణ శుక్రవారం కావడంతో వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. దేవస్థానం రెండు బ్యాచ్లుగా కుంకుమార్చనలు నిర్వహించారు. మొదటి బ్యాచ్ ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు, రెండు బ్యాచ్ ఉదయం 10గంటల నుంచి 11:30గంటల వరకు పూజలు జరిగాయి. ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర-వత్సవాయి: గుర్తుతెలియని మృతదేహం లభించిన సంఘటన మండల కేంద్రమైన వత్సవాయిలోని మోడల్ కాలనీలో చోటుచేసుకుంది. కాలనీకి చేరువలోని వ్యవసాయ బావిలో పలువురు వ్యవసాయ కూలీలు మృతదేహాన్ని గుర్తించడంతో బావిలో ఉన్న మహిళ మృతదేహాన్ని బయటకు తీశారు... ఈ మృతిపై పూర్తి సమాచారం తెలియాల్సింది ఉంది.

నదీ పరివాహక ప్రాంతంలో నిమజ్జనాలు నిషేధం

విశాలాంధ్ర-పమిడిముక్కల: వినాయక చవితి నవరాత్రుల అనంతరం విగ్రహాలను నదీ పరివాహక ప్రాంతాలలో నిమజ్జనం చేయుట నిషేధించడమైనదని పమిడిముక్కల సీఐ వై.చిట్టిబాబు తెలిపారు. శుక్రవారం పమిడిముక్కల స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరి అని డీజే బాక్సులు నిషేధమని నిమజ్జనాల సమయంలో పోలీసులకు సహకరించాలని, ప్రస్తుతం కృష్ణా నదికి వరద ముంపు ఉన్న కారణంగా విగ్రహాలు నదిలో నిమజ్జనం నిషేధమని తెలిపారు. ఎస్ఐ బి.శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహాలు అందించిన బయోస్టార్

విశాలాంధ్ర-నందిగామ:- విద్యార్థిని విద్యార్థులకు చేయూత అందించటం ఎంతో ఆనందదాయకంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు కొండ అన్నారు శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బయోస్టార్ ఇండియా లిమిటెడ్ వారి సౌజన్యంతో 2500కి 20 మంది మెరిట్, సత్ప్రవర్తన కలిగిన విద్యార్థుల విద్యార్థులకు 50 వేల రూపాయల ప్రోత్సాహాలు కంపెనీ ప్రతినిధులతో కలిసి ఆయన అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహాలు అందించడం ఎంతో హర్షనీయమైన కార్యక్రమమని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,కంపెనీ ప్రతినిధులు శివసిద్దయ్య, నందిగామ ఏరియా కంపెనీ డీలర్స్ ఎస్కే నాగుల్ మీరా, పబ్బతి కిషోర్,యర్రగొర్ల భాస్కరరావు,కంపెనీ సిబ్బంది మస్తాన్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రారంభమైన యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ జి. లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ప్రారంభమైన యూపీఎస్సీ మెయిన్స్ పరీక్షలలో భాగంగా తొలి రోజు శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐదురోజులు నిర్వహించే మెయిన్స్ పరీక్షలలో నేటి తొలి రోజు పరీక్షకు 106 మంది అభ్యర్థులు 102 మంది హాజరయ్యారన్నారు. విభిన్నప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పరిశీలనలో కలెక్టర్ వెంట లైజన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మీ నారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీత ఉన్నారు.

మా భూమిని కబ్జా చేశారు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : దళితులమైన మా భూమిని రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చుకొని కబ్జా చేశారని దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని వీరులపాడు మండలం, అల్లూరు గ్రామానికి చెందిన షోడే రాజమణి ఆరోపించారు. శుక్రవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ 1970 సంవత్సరంలో, సర్వే నంబరు 131లో-1 ఎన్టీఆర్ (పూర్వపు కృష్ణా) జిల్లా, వీరులపాడు మండలం, అల్లూరు గ్రామంలో ఉన్న 2.18 సెంట్ల విస్తీర్ణంలో మా మామ షోడే జాన్ పాపయ్యకు ప్రభుత్వం భూమిని కేటాయించిందన్నారు. వీరులపాడు మండలం, అల్లూరు గ్రామంలో ఆ భూమిని కౌలుకు చేస్తున్న వ్యక్తి తిరుమలశెట్టి సాంబ శివరావు ఎస్సీలకు పథకాలు వర్తిస్తాయనే పేరుతో సంతకాలు తీసుకుని భూమిని కబ్జా చేశాడన్నారు. ఆ తర్వాత ఆ భూమిని తన భార్య పేర వెంకటరమణ పేర రికార్డులు మార్చారన్నారు. మమ్మల్ని ఆ భూమిని తప్పించారని ఆవేదన వ్యక్తం చేశారు.తమకు ఎటువంటి జీవనోపాధి లేదు. ప్రభుత్వం స్పందించి మా మామకు చెందిన ఎసైన్డ్ భూమిని మాకు కేటాయించాలి, పీజీఆర్ఎస్లో ఇప్పటికే ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

24న ఆటా-పాట

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రపంచ జానపద దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 24న (ఆదివారం) సాయంత్రం 4 నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దేశికా ఆర్ట్స్ , మామ్ ట్రస్ట్, దామోదర జానపదం వారు జానపదం – సినీపదం ఆటా-పాట పేరుతో, సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేశామని కళారత్న దామోదర గణపతిరావు తెలిపారు. శుక్రవారం గాంధీనగర్లోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందులో ఉత్తరాంధ్ర నుండి పల్సర్ బైక్ రమణ, రాయల సీమ నుండి యస్.కృష్ణ వేది తెలంగాణ నుండి డా లింగా శ్రీనివాస్ తమదైన శైలిలో ఇరవై మంది కళాకారులతో ఆడుతూ పాడనున్నారన్నారు.అనాటి సభకు శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర రావు, గద్దె రామమోహన్,యార్లగడ్డ వెంకట్రావు, బొండా జగన్మోహనరావు, డా. వి.బి.ఆర్ దార్ల రమేష్ కుమార్ లు వస్తున్నారని తెలిపారు.ఉత్తరాంధ్ర గాయకుడు ఎల్లింటి పల్సర్) రమణ, రాయిలోము కళాకారులు, రెడ్డి ప్రసాద్, కడివేటి మునిరత్నం, పల్నాడు గాయకులు డా. బి. ఆర్. సుశీల్ కుమార్, బి. భారతి లకు కన్న వేణి విశిష్ట గాయక పుర స్కారాలు అందజేయనున్నామన్నారు. ప్రజలు అందరూ విచ్చేసి విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మామ్ట్రస్ట్ ఛైర్మన్ మహంతి వాసుదేవరావు,దేశికా ఆర్ట్స్ మసాబత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలకు అనుమతి తీసుకోవాలి : డీఎస్పీ ధీరజ్

విశాలాంధ్ర - గుడివాడ : వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు తప్పని సరిగా అన్‌లైన్‌లో పోలీసు శాఖ వెబ్‌సైట్‌లో పర్మిషన్లు తీసుకోవాలని గుడివాడ పోలీసు డివిజనల్ అధికారీ వినీల్ ధీరజ్ తెలిపారు. శుక్రవారం గుడివాడ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ, రూరల్ సిఐలు శ్రీనివాస్, అనీష్, సోమేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు, తాలుకా ఎస్ఐ చంటిబాబులతో కలసి అయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి అదేశాల మేరకు గుడివాడ డివిజన్ పరీధిలో వినాయచవితి పందిళ్ళు ఏర్పాటు చేసే వారు పోలీసుల నుండి అనుమతులు తీసుకోవలన్నారు.

మచిలీపట్నం వెళ్ళే వాహనాలు దారి మళ్ళింపు

మచిలీపట్నం వెళ్ళే వాహనలు పెద్ద కాలువ సెంటర్‌లో నుండి దారి మళ్ళించి బిళ్ళపాడు మీదుగా వెళ్ళాలని గుడివాడ పోలీసు డివిజనల్ అధికారీ వినీల్ ధీరజ్ తెలిపారు. శుక్రవారం గుడివాడ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గుడివాడ పెద్ద కాలువ సెంటర్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు నిమిత్తం పెద్ద కాలువ సెంటర్ నుండి బందరు వైపు వెళ్ళు రోడ్డు దారిమళ్ళించినట్లు తెలిపారు. వాహన దారులు ట్రాఫిక్ పోలీసులు సూచనల మేరకు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, మీ మీ గమ్యస్థానాలకు చేరాలన్నారు.

దేవాలయాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : దేవాలయాల్లో సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలని, ఇటీవల తాళాలు పగలగొట్టి నగల అపహరణ, హుండీలలో నగదు దోపిడి వంటి ఘటనలు వరసగా జరుగుతున్న నేపథ్యంలో కూచిపూడి పోలీసులు అప్రమత్తులై దేవాలయాల నిర్వాహకులకు, అర్చకులకు ముందస్తు జాగ్రత్త కోసం నోటీసులు జారీ చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న రాత్రిపూట గుర్తుతెలియని దొంగలు దేవాలయాలపై దాడులు చేసి తాళాలు పగలగొట్టి విలువైన బంగారం వెండి, నగదు అపహరించుకు పోతున్నారని పేర్కొంటూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

రైల్ కింద పడి ఒకరి మృతి

విశాలాంధ్ర - గుడివాడ : రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ మెహబాబు షరీఫ్ శుక్రవారం తెలిపారు. గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోని దోసపాడు - ఇందుపల్లి రైల్వే స్టేషన్లో మధ్యలో గుర్తుతెలియని రైల్ కింద పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు జెబుల్ దొరికిని ఐడి కార్డులో ఎస్ఎల్‌సి అనే కంపెనీలో పని చేస్తున్నట్లు అతని పేరు కృష్ణమూర్తి అయి ఉండవచ్చున్నారు. మృతుడు ఆచూకీ ఎవరికైనా తెలిస్తే ఫోన్ నెంబర్ 9440627570 సమాచరం అందిచాలన్నారు.

10 టన్నుల యూరియా దిగుమతి

విశాలాంధ్ర ఏ కొండూరు : విశాలాంధ్ర వార్త కథనానికి స్పందించిన కోపరేటివ్ అధికారులు ఎ కొండూరు మండలంలో యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందులను గురువారం విశాలాంధ్ర పత్రికలో ప్రచురించిన సంగతి పాఠకులకు విధితమే. అయితే శుక్రవారం నుండి ఏ కొండూరు సొసైటీకి కి 10 టన్నులు పోలిశెట్టిపాడు సొసైటీకు 10 టన్నులు చొప్పున యూరియా అయితే వచ్చింది వచ్చిన గంటలు వ్యవధిలోని యూరియాను రైతులు క్యూలైన్‌లో నిలబడి కొనుగోలు చేశారు. అయితే చీమలపాడు గొల్లమందల మాధవరం కంభంపాడు కోడూరు సొసైటీలకు కూడా యూరియాను తీసుకురావాలని రైతులు కోపరేటివ్ జిల్లా అధికారులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు.

ర్యాలీకి భారీగా తరలిరావాలి

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఆగష్టు 23 నుండి 25 తేదీ వరకు ఒంగోలు నగరంలో జరగనున్న నేపథ్యంలో ఈ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సీపీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా మొదటి రోజు అయిన 23వ తేదీ ఒంగోలులో జరిగే మహాశ్రామిక ప్రదర్శన అనంతరం జరిగే బహిరంగ సభకు విజయవాడ నగరం నుంచి వందలాదిగా పార్టీ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పాల్గొనాలని కోరారు. ఈ మహాసభలకు వచ్చే ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఉదయం 7 గంటలకల్ల విజయవాడ రైల్వే స్టేషన్ కు చేరుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే 24, 25 తేదీలలో జరిగే ప్రతినిధుల మహాసభకు విజయవాడ నుంచి పార్టీ ప్రతినిదులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభల వేదిక ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, మనువాద విధానాలపైనా, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిన ఎన్నికల హామీల అమలులోని వైఫల్యాలపై సమరశంఖం పూరించనున్నట్లు తెలిపారు.

ప్రజల క్షేమమే ప్రధాన ధ్యేయం

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల క్షేమమే ప్రధాన ధ్యేయమని, నగరంలోని మేజర్ అవుట్ ఫాల్ డ్రెయిన్స్‌కి అన్నిటికీ ఖచ్చితంగా రైలింగ్స్‌ను పెట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ శుక్రవారం వన్‌టౌన్ కొత్తపేట, పంజా సెంట్రర్, డ్రెయిన్ వీధి, సుబ్బరామయ్య వీధి, గాంధీహిల్, గవర్నర్‌పేట వెహికల్ డిపో, ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నగరంలో మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్స్‌కి రైలింగ్స్ పెట్టే పనులు మొదలైనప్పటికీ పూర్తి స్థాయిలో పనులను నిర్వహించలేదని ముందు ప్రాధాన్యత వాటికి ప్రాధాన్యతనివ్వాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ పి.సత్యనారాయణ, జోనల్ కమిషనర్, ఈఈ జె.శ్రీనివాస్, డీసీపీ చంద్రబోస్, ఎఎంవోహెచ్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

వీఎంసీ స్టేడియంలలో వసతులను పెంచండి

స్థానిక నగరపాలక సంస్థ స్టేడియంలలో అవసరమైన వసతులు పెంచాలని, పాతవి పాడైపోయిన ప్రమాదకరమైన బిల్డింగ్ రూమ్‌లను సీజ్ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ శుక్రవారం స్థానిక బందర్ రోడ్డులోని దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. స్టేడియంలో ఆడుకునేందుకు వచ్చేవారి కోసం మరిన్ని వసతులు పెంచాలని, స్కెటింగ్ రింక్‌ను అభివృద్ధి చేయాలని, పాతవి, పాడైన, ప్రమాదకరమైన గదులను మూసివేయాలన్నారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్, స్పోర్ట్స్ డైరెక్టర్ ఏ.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తుకు అలవాటు పడితే చిత్తే

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాలు, పానీయాలకు అలవాటు పడితే జీవితం చిత్తవుతుందని కృష్ణలంక ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో కృష్ణలంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరజీవి పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యసనం జీవితంపై తీవ్రమైన ప్రభావం పడటంతో పాటు వీటిని ఉపయోగించే వ్యక్తికే కాకుండా, ఆ కుటుంబం, సమాజంపై కూడా తీవ్రమైన పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈగల్ ఎస్ఐ వీరాంజనేయులు, నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ శేఖర్‌బాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోటేశ్వరావు, అమరజీవి పొట్టిశ్రీరాములు నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఉషారాణి, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరావు, నవజీవన్ బాలభవన్ జోనల్ కో-ఆర్డినేటర్స్ నజ్మా, జాకబ్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాతృభూమికి సేవే నా లక్ష్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: మాతృభూమికి సేవ చేయాలనే లక్ష్యంతో మేడూరు నుండి మధునాపురం రహదారికి మరమ్మతులు చేపట్టినట్లు రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రెండు లక్షల రూపాయలు వ్యయంతో మేడూరు నుండి మధునాపురం వంతెన వరకు ఆర్ అండ్ బి రహదారి కి మరమ్మతులు చేయుటకు ప్రారంభించినట్లు గుమ్మడి తెలిపారు . సొంత గ్రామాలలో నలుగురికి ఉపయోగపడే విధంగా పనులు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారని అందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రాజులపాటి శ్రీనివాసరావు జి సురేష్ సుంకర వెంకటేశ్వర స్వామి నాదెళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయవాడ: మహిళలు పారిశ్రామికంగా ఎదిగేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ప్రోత్సహాకాలు అందిస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావు స్పష్టం చేశారు. జన శిక్షణ సంస్థాన్, జిల్లా పరిశ్రమల శాఖ సంయుక్త నిర్వహణ లో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై భవిష్యత్ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే యువతకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని సంస్థ కార్యాలయ మందు సంస్థ డైరెక్టర్ ఏ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వృత్తి విద్యను అందిస్తూ. శిక్షణ పొందిన మహిళలను పారిశ్రామికులుగా మార్చడంలో అత్యంత ప్రాధాన్యత జన శిక్షణ సంస్థ వహిచండంలో కీలకంగా వ్యహరిస్తోందని చెప్పారు. మహిళలు పారిశ్రామిక రంగంలో ముందంజలో ఉన్నా ఎక్కువ మంది వృత్తి విద్య నేర్చుకున్నవారికి ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు నిధులు లేక ముందుకు వెళ్లలేకపోవటం జరుగుతోందన్నారు. ఆర్థిక స్తోమత లేనివారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక ఉపాధి పథకాలు ద్వారా రుణాలను మంజురు చేస్తున్నారని పధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమని తెలిపారు. సంస్థ చైర్పర్సన్ యన్. విద్యాకన్నా మాట్లాడుతూ అనేక ఉపాధి పథకాల ద్వారా నిరుద్యోగ మహిళలకు ప్రభుత్వం ప్రోత్సహాకాలను ఇస్తోందన్నారు. ఇండ్రస్టీయల్ ప్రమోషన్ ఆఫీసర్ యం. లావణ్య మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం పథకం కింద అప్లై చేసుకునే వారు చేయాల్సిన డాక్యుమెంటేషన్ విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండ్రస్టీయల్ ప్రమోషన్ ఆఫీసర్ యన్‌వి సత్యనారాయణ, సిబ్బంది, శిక్షణపొందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాచవరం పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -విజయవాడ: మాచవరం ఉప కేంద్రం పరిధిలోని విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, సర్దుబాటు కారణంగా శనివారం ఉదయం 8 నుండి 10:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు .గుణదల పడవలరేవు , పిచ్చమ్మ తల్లి గుడి , మాచవరం రెవిన్యూ కాలనీ , మాచవరం గ్రంథాలయం, మాచవరం డౌన్ కొండవైపు ఏలూరు రోడ్ , కార్మికనగర్ కొండ ప్రాంతం మొత్తం , యారం వారి వీధి, యెలిశల వారి వీధి, వాటర్ ట్యాంక్ రోడ్, ప్రతిభానికేతన్ రోడ్, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఆపబడునని అన్నారు.

మసీదులు, ఈద్గాలు అభివృద్ధి చేయాలి : మంత్రికి వినతి

విశాలాంధ్ర-పెడన: ముస్లిం సోదరుల ఆడపిల్లల వివాహానికి దుల్హన్ పథకం, మరియు మసీదులు, ఈద్గాలు, షాదీ ఖానాలు, ఖబ్రస్థాన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పలువురు ముస్లిం నాయకులు అమరావతిలో మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ కి వినతి పత్రం అందించారు. మంత్రిని కలిసిన వారిలో రాష్ట్ర మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎండి. హమీదుల్లా రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఎ బేగ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సర్పంచ్ ఎండి రఫీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి హాఫీజ్, గొట్ల వెల్లారు మండలం మాజీ ఆప్షన్ సభ్యులు అబ్దుల్ సత్తార్ ఉన్నారు.

CHANGE OF SURNAME
I, Kanakam Siva Padma Rama Devi (Old Name), W/o. Rolla Srinivasa Rao resident of # 9-147, SF2, Swarupa Res., Koduru Col., Yalamalakuduru, Vijayawada, Krishna Dist.- 520007, India. I have changed my name to **ROLLA RAMA DEVI (New Name)** Hence forth, I will be known as **ROLLA RAMA DEVI**

సాగులో ఉన్న అటవీ భూముల సర్వే నిలిపివేయాలి

గిరిజన రైతుల డిమాండ్

విశాలాంధ్ర-ఏ కొండూరు : తాత ముత్తాతల దగ్గర నుండి అటవీ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని కానీ గత 15 రోజులు నుండి అటవీ భూములను రెవిన్యూ అటవీ శాఖ అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని గిరిజన రైతులు తమ ఆవేదనను వెళ్ళగక్కారు. ఎ కొండూరు మండలం పెద్ద తండా గ్రామపంచాయతీ పరిధిలో గల గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములను ఎందుకు సర్వే చేస్తున్నరో అధికారులు చెప్పడం లేదని ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఎస్టీ సెల్ నాయకులు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బి. పీక్లా నాయక్ రైతులతో కలిసి స్థానిక తహసిల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయంపై గ్రామానికి హుటాహుటిన వచ్చిన తహసిల్దార్ కే లక్ష్మి అటవీ రెవెన్యూ భూములలో అసలు ఎంతమందికి సాగు పట్టాలు ఉన్నాయి అనే విషయంపై అలానే రెవెన్యూ అటవీ భూమి ఎంత ఉంది అనేదానిపై మాత్రమే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహిస్తున్నామని ఆమె రైతులకు నాయకులకు చెప్పే ప్రయత్నం చేశారు కానీ రైతులు తాము సాగు చేస్తున్న భూములు తిరిగి తీసుకోవాలని ఆలోచనతోనే ఈ సర్వే జరుగుతుందని దీనిపై మేము ఆందోళన చెందుతున్నామని పూర్తిస్థాయిలో ఈ సర్వేను ఎందుకు నిర్వహిస్తున్నారో దీనిపై తిరువూరు డివిజనల్ అధికారి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అటవీ శాఖ అధికారులతో గ్రామంలో గ్రామ సభను నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అలా చేస్తేనే తాము జరుగుతున్న సర్వేకు అధికారులకు సహకరిస్తామని రైతులు స్థానిక తహసిల్దారుకు తేల్చి చెప్పేశారు ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవో దృష్టికి స్థానిక తహసిల్దర్ గా నేను కూడా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని అలానే రైతులు నాయకులు ఒకసారి జిల్లా కలెక్టర్ ను ఆర్డీఓను కలవాలని ఆమె నాయకులకు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ డి. లక్ష్మీ రంగారావు మండలసర్వేయర్ దుర్గారావు, రామచంద్రాపురం సచివాలయ సర్వేయర్ తిరుపతిరావు కెఆర్ పాలెం విఆర్ఓ రాణి వీ ఆర్ ఏ గోపి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలే లక్ష్యం

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: సహకార రంగంలో రైతు ప్రయోజనాలే ప్రథమ లక్ష్యంగా ప్రతి ఒక్కరం పని చేద్దామని ఆప్కాబ్ చైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. విస్సన్నపేట కేడీసీసీ బ్యాంకులో శుక్రవారం జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు ఆయన వచ్చారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా నియమితులైన పీఏసీఎస్‌ల త్రిసభ్య కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లాలోని ఎనిమిది కేడీసీసీ బ్యాంకు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కేడీసీసీ బ్యాంకు సీఈవో ఎ.శ్యాం మనోహర్, జీఎం ఎం.రంగబాబు, డీజీఎం కె.శ్రీనివాసులు, ఏజీఎం కె.దేవేంద్రరావు, స్థానిక కేడీసీసీ బ్యాంకు శాఖ మేనేజర్ వి.లక్ష్మిప్రసాద్, ఎన్టీఆర్ జిల్లాలోని ఎనిమిది కేడీసీసీ బ్యాంకు శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘స్వామిత్ర సర్వే’ పూర్తి చేయండి

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వామిత్ర సర్వేను అన్ని గ్రామాల్లో సమర్ధవంతంగా పూర్తి చేయాలని తిరువూరు డివిజన్ పంచాయతీ అధికారి వి.రాఘవన్ సూచించారు. విస్సన్నపేట మండలంలో సాగుతున్న సర్వేపై శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. సర్వేను సమర్ధవంతంగా పూర్తి చేసేందుకు అవసరమైన పలు సూచనలు చేశారు. జిల్లా మాస్టర్ ట్రైనర్ హరికుమార్, విస్సన్నపేట మండల డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ కూడా పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పి కాల్వ పూడికతీత పనులు

విశాలాంధ్ర-నందిగామ:- పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు శుక్రవారం స్థానిక కె.వి.ఆర్ కాలేజ్ వద్ద నుండి నేషనల్ హైవే వరకు పట్టణానికి అనుసంధానంగా ఉన్న ఎన్ఎస్పీ కాలవ లోని (నిర్దిష్ట షీల్డ్) పూడిక తీత పనులను స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి తో కలిసి ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పించే ప్రక్రియలో కూటమి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు ఎన్ఎస్పి కాలువ పూడికతీత పనులు పూర్తయితే వర్షాకాలంలో నీటిపారుదల సమస్యలు తీరి పట్టణంలో వరదలు నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర రావు, మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్,పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ కూటమి నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

యూరియా ఎమ్మార్పీ ధరకే అమ్మాలి : ఏడీఏ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలాల్లోని ఎరువుల డీలర్లు, పిఎసిఎస్ ల సీఈవోలు యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధికంగా ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్మరాదని మొవ్వ ఏడిఏ సూరపనేని శ్యామల హెచ్చరికలు జారీ చేశారు. మొవ్వ రైతు సేవా కేంద్రంలో ఆ మూడు మండలాలకు సంబంధించిన డీలర్లతోసొసైటీ సిబ్బందితో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ నిబంధనలను అధిక్రమించితేలైసెన్స్ రద్దు చేస్తామని చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. వ్యవసాయ అధికారులు బి సురేష్ బాబు నాయక్, రామ్మోహన్, కే మురళి కృష్ణ పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా సొసైటీలు

విశాలాంధ్ర-కూచిపూడి : వరి సాగులో రైతులకు అత్యంత ప్రాధాన్యత కలిగిన యూరియా కొరత రాకుండా సొసైటీలు చూస్తూ అన్నదాతలకు అండదండగా ఉండాలని ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా సూచించారు. మండల కేంద్రమైన శ్రీ వేణుగోపాల స్వామి పిఎసిఎస్ అధ్యక్షులుగా మండవ రత్నగిరి రావు శుక్రవారం నిర్వహించిన ప్రమాణస్వీకారో త్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. డైరెక్టర్లుగా కాటూరి బాబురావు, ఈడే శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాస్, సొసైటీ సీఈవో జొన్నలగడ్డ సత్యనారాయణ ,పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తాతినేని శరత్, నీటి సంఘం అధ్యక్షులు తాతినేని పూర్ణచంద్రరావు, మాజీ సర్పంచ్.మండవ బాలా త్రిపుర సుందరి, పాల సొసైటీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, విశ్రాంత బ్యాంకు అధికారి మండవ(బుజ్జి) కోటేశ్వరరావు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మండవశ్రీకృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈడే నాగేశ్వరరావు, ఎస్సీ నాయకుడు శీలం బాబురావు లతోపాటు మొవ్వ, గూడపాడు,మూలపాలెం నర్సంపాలెంలకు చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులను శాలువాలతో పూలమాలతో సత్కరించారు

గ్రామాలలో శ్రావణ శుక్రవారం శోభ

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రావణమాసంలో చివరి శుక్రవారం సందర్భంగా అటు దేవాలయాలు, ఇటు ఇండ్ల వద్ద వరలక్ష్మి వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అలాగే దేవాలయాల సైతం భక్తులతో సందడిగా మారాయి.శ్రావణ మాసం ముగింపు సందర్భంగా ఇండ్లలో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించుకుని పేరంటాలు చేశారు. కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందర రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు లలితపారాయణ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన బాలా త్రిపుర సుందరికి అర్చక స్వాములు పెనుమూడి పూర్ణచంద్రశేఖరశర్మ, పెనుమూడి సుబ్రహ్మణ్య శాస్త్రి (బాబి), పెనుమూడి సతీష్ శర్మ కుంకుమ పూజలు, బంగారు పూలతో పూజలు నిర్వహించి భక్తులకు హారతులు అందజేశారు.

నీలం వెంకట రమణమ్మ కన్నుమూత

విశాలాంధ్ర -విజయవాడ: సీపీఐ నాయకులు నీలం దుర్గారావు మాతృమూర్తి వెంకట రమణమ్మ (97) కన్నుమూశారు. సితార థియేటర్ వద్ద ఉన్న తన నివాసంలో శుక్రవారం తెల్లవారుజామున వయోభారంతో మృతి చెందారు. మరణవార్తను తెలుసుకున్న సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దుర్గారావు కుటుంబానికి సానుభూతి తెలిపి, ప్రగాఢ సంతాపం తెలిపారు. శ్రద్ధాంజలి ఘటించినవారిలో పార్టీ నాయకులు బుట్టి రాయప్ప, కొట్టు రమణ, కొండేటి శ్రీనివాసరావు, పంచదార్ల దుర్గాంబ, నాగసాయి కుమారి, గోపి తదితరులు ఉన్నారు.

ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర -పమిడిముక్కల: ఇటీవల ఐనంపూడి గ్రామంలో పిడుగుపాటుకు మృతి చెందిన పశువుల కు ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆర్థిక సాయం అందించామని రోటరీ అధ్యక్షుడు చొప్పవరపు నాగ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈసందర్భంగా ఐనంపూడి గ్రామంలో కొల్లి శ్రీనివాసరావుకి చెందిన రెండు గేదెలు దూడ ఎద్దు పిడుగుపాటుకు మృతి చెందగా రోటరీ క్లబ్ వారు రూ.పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ అనీష్ సిహెచ్ టి వెంకటేశ్వర రావు చింతా కోటేశ్వరరావు ఎం.ప్రసాద్ రెడ్డి రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : పెదపారుపూడి నాలుగు రోడ్ల కూడలి నుంచి వానపాముల గ్రామ చివర వరకు ఆర్ అండ్ బి రోడ్డుకు ప్రత్యేక నిధులు వెచ్చించి మరమ్మత్తులు చేస్తున్నారు. ఈ విషయమై గుడివాడ నుంచి విజయవాడ వైపు వెళ్ళు వాహనదారులు కొంతమేర ఊపిరి పీల్చుకున్నప్పటికీ శాశ్వత పరిష్కారం కొరకు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రభుత్వ అనుమతికి రూ 90 లక్షలు సిఫారసు చేసినట్లు ఎమ్మెల్యే జెమిదింటకుర్రు గ్రామంలో అన్నారు.

ఎంఆర్‌పీకే ఎరువులు అమ్మాలి : ఏఓ పద్మ

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని పెద్దవరం, వావిలాల గ్రామాల్లోని ఎరువుల షాపులను మండల వ్యవసాయ అధికారి పి.పద్మ శుక్రవారం తనిఖీ చేశారు. డీలర్స్ యూరియా స్టాక్ ఉన్నా కూడా లేదని కృత్రిమ కొరత సృష్టించినా, మించి అధిక ధరలకు అమ్మినా సంబంధిత డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు లో నిల్వలు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని.ఎరువుల అమ్మకాలు మాత్రమే అమ్మాలి అని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వారి పి.ఎం. ప్రణాం స్కీమ్ గైడ్లైన్స్ ప్రకారం రసాయన ఎరువుల వాడకాన్ని 12% తగ్గించి ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డి ఏ పి, సేంద్రీయ ఎరువులు వినియోగించాలని సూచించినందున రైతులు ప్రత్యామ్నాయ ఎరువులు ఉపయోగించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

శ్రీకాకుళం లో రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-ఘంటసాల : మండల పరిధిలోని శ్రీకాకుళం లో విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఉయ్యూరు డివిజన్ ఎగ్జికక్యూటివ్ ఇంజినీర్ డి.కృష్ణ నాయక్ శుక్రవారం తెలిపారు. ఘంటసాల మండల విద్యుత్ శాఖ ఏఈ పి.రవి కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో నెల వారి షెడ్యూల్లో బాగంగా గ్రామాల్లో త్రీ ఫేజ్ అనగా 24 గంటలు విద్యుత్తు సరఫరా నిమిత్తం పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అందువల్ల శ్రీకాకుళం సబ్ స్టేషన్ పరిధిలోని శ్రీకాకుళం, సూరపనేనిపాలెం, వీరమాచినేనిపాలెం, అచ్చెంపాలెం, తెలుగురావుపాలెం, పాపవినాశనం, గోగినేనిపాలెం, చినకళ్లేపల్లి, వేములపల్లి గ్రామాల్లో వ్యవసాయ మరియు గృహాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలివేయనున్నట్లు చెప్పారు. కావునా శ్రీకాకుళం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని అధికారులు కోరారు.

యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కొత్త ఆవిష్కరణలు, ఉపగ్రహ ప్రాజెక్టులు, పరిశోధనలు... ఇవన్నీ యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తాయని హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు పావులూరి అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని టీమ్ సీవోఈ-స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ, డీన్ ప్రమోషన్స్ అండ్ కొలాబొరేషన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ భారతదేశం అంతరిక్ష పరిశోధన రంగంలో సాధించిన విజయాలను స్మరించుకోవడమే కాకుండా, భవిష్యత్తు తరం శాస్త్రవేత్తలకు స్ఫూర్తినిచ్చే రోజు జాతీయ అంతరిక్ష దినోత్సవమని తెలియజేసారు. 2023 ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్ ల్యాండర్ విక్రం చంద్రుడి ఉపరితలాన్ని తాకిన చారిత్రక సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ, ఈ రోజును అధికారికంగా జాతీయ అంతరిక్ష దినోత్సవంగా జరుపుకుంటున్నారని వెల్లడించారు. విజ్ఞాన్స్ వర్సిటీలో జరిగిన నేషనల్ స్పేస్ డే సెలబ్రేషన్స్‌లో ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ(ఏపీఎస్ఏ)ను ఏర్పాటు చేసారు. ఈ కమిటీకు నూతన అధ్యక్షుడిగా పావులూరి సుబ్బారావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 డిసెంబర్ మొదటి వారంలో అమరావతిలో తొలి ఏపీ స్పేస్‌టెక్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. శ్రీహరికోటలోని మాజీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ వి.శేషగిరిరావు మాట్లాడుతూ దూర ప్రాంతాలకూ టెలివిజన్, మొబైల్ సర్వీసులు, ఇంటర్నెట్ అందించడంలో అంతరిక్ష సాంకేతికత వంతెనలా పనిచేస్తోందన్నారు. త్వరలోనే మానవ సహిత గగనయాన్ మిషన్ ద్వారా భారత జెండా అంతరిక్షంలో ఎగరనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఐవీ మురళీకృష్ణ, ఏఎస్‌టీసీ సెక్రటరీ సీఎల్ నరసింహారావు, విట్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాస రెడ్డి, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి తదితరులు పాల్గొన్నారు.

మెగాస్టార్ చిరు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మెగాస్టార్ చిరంజీవి సురేఖ రామ్ చరణ్ ఉపాసన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పుల విజయమాధవి ఆధ్వర్యంలో స్థానిక శ్రీనగర్‌లోని మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తొలుత ఆంజనేయ స్వామి దేవాలయంలో చిరంజీవి పేరిట ప్రత్యేక పూజలు గుంటూరు జిల్లా అధ్యక్షుడు మల్లెల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమంలో విజయమాధవి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నాస్వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లెల సత్యవతి పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి వినాయక విగ్రహాలు

విశాలాంధ్ర-తాడికొండ : ఈ నెల 27న వినాయక చవితి పురస్కరించుకొని మార్కెట్లోకి వినాయక విగ్రహాలు వచ్చాయి. ప్రధాన కూడళ్ళు, రహదారులు, సెంటర్లలో విగ్రహాలను అమ్మకానికి పెట్టారు. గ్రామాలలో ఫ్లెక్సీలు వెలిశాయి. గ్రామాలలో ఎక్కడెక్కడ విగ్రహాలు పెడుతున్నారు. తమకు సమాచారం ఇవ్వాలని పంచాయతీ అధికారులు, పోలీసులు లిఖిత పూర్వకంగా నిర్వాహకులను అడ్రసు, ఫోన్ నంబర్లతో సహా కోరుతున్నారు. అదేవిధంగా వివిధ కులాలు, పార్టీలపరంగా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పందిళ్లను సిద్ధం చేసే పనిలో నిర్వాహకులు ఉన్నారు.

ప్రత్యేక అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర-పెదకాకాని : శ్రావణమాసం చివరి శుక్రవారం భ్రమరాంబ అమ్మవారిని విశేషాలంకారంలో భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానంకు విచ్చేసి శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకములు, అమ్మవారికి కుంకుమార్చనలు జరిపించుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యం లేకుండా ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ పర్యవేక్షించారు. శ్రావణమాస ఐదు శుక్రవారంలో శ్రీ భ్రమరాంబ అమ్మవారిని వివిధ రకముల పుష్పములు, పసుపు కొమ్ముల, గాజులు, నెమలి పించములు ప్రత్యేక అలంకారంలో భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ ఉప కమిషనర్ తెలిపారు. ఆలయ ఉచిత అన్నప్రసాద వితరణ భవనంలో భక్తులు అన్నప్రసాదం స్వీకరించినట్లు ఆలయ ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ తెలిపారు.

క్రమశిక్షణతో భవిష్యత్తులో స్థిరపడాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం చేసి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని వెడ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.స్వర్ణలత దేవి అన్నారు. స్థానిక సంతోష్ నగర్ లోని డాక్టర్ రంజన్ బాబు కాల్స్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఛైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాధ్ పర్యవేక్షణలో నిర్వహించిన సిడబ్ల్యూసి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి స్వర్ణలతాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్డ్స్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రుల ఆశలను కళాశాల స్థాపన ఉద్దేశాన్ని అర్థం చేసుకుని క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని ఆమె ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ సత్యవాణి మాట్లాడుతూ స్త్రీ శక్తి ఎంతో గొప్పదని, మనకు స్ఫూర్తిగా మిగిలిన మహిళా మణుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో ఎదగాలని కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ దీనమ్మ మాట్లాడుతూ కార్డ్స్ సంస్థ అధినేత డాక్టర్ రంజన్ బాబు నిరుపేద మహిళల విద్యాపరంగా ఎదగాలని కళాశాలలు స్థాపించారని, వారి ఆశయాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆమె కోరారు. ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ సంస్థ కల్పించిన విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అధ్యాపకులు సరోజిని, జ్యోతి, స్వరూప, అనూష, ఝాన్సీ పాల్గొ న్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులు పెంచాలి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు డిపో అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆర్టీసీ వైస్ ఛైర్మన్, ఎండీ ద్వారకా తిరుమలరావును కోరారు. శుక్రవారం ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు పొన్నూరు ఆర్టీసీ డిపోను సందర్శించారు. డిపో అభివృద్ధికి, నూతన భవనాల నిర్మాణానికి, గ్రామీణ, సుదూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెంచుటకు విజ్ఞప్తులను ద్వారకా తిరుమలరావుకు విన్నవించారు. పొన్నూరు ఆర్టీసీ డిపో అనేక దశాబ్దాలుగా సేవలందించినప్పటికీ వివిధ కారణాలతో డిపో వెనకబడిపోయినది. గతంలో పొన్నూరు డిపో నుంచే బాపట్ల ఏరియాకు బస్సు సర్వీసులు నడిచేవి. అదేవిధంగా డిపో నుంచే చీరాల, విజయవాడ ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు నిర్వహించేవారు. కానీ 2009-14 మధ్య డిపోను మూసివేస్తే ప్రజల పక్షాన పెద్దఎత్తున పోరాటాలు చేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 2014 తెలుగుదేశం పార్టీ అధికారంలో చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన వెంటనే బస్సు డిపోను పునఃప్రారంభించామన్నారు. పొన్నూరు మండలంలోని ప్రతి గ్రామంతో పాటు, పొరుగు నియోజకవర్గాలకు కూడా బస్సు సర్వీసులు నడపాలని, సుదూర ప్రాంతాలైన శ్రీశైలం, తిరుపతి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, రాయచోటి, సింధనూర్, విశాఖపట్నం వంటి ప్రాంతాలకు బస్ సర్వీసులు కల్పించాలని ద్వారకా తిరుమల రావును కోరగా వారు వెంటనే సానుకూలంగా స్పందించి బస్ సర్వీసులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-దుగ్గిరాల: పద్మభూషణ్ జాషువా కళా పరిషత్, తెలుగు కళారత్నలు సాంస్కృతిక సేవా సంస్థ వారిచే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఆదివారం పౌరాణిక పద్య నాటకాలు, ఏక పాత్రభినయాలు, జానపద కూచిపూడి నృత్యాలు ప్రదర్శించనున్నారు. ముఖ్యంగా ఆగ్రాలో గొప్ప కట్టడమైన తాజుమహల్ నిర్మించిన షాజహాన్ ఏకపాత్రాభినయంను డాక్టర్ పేద్దేటి యోహాను ప్రదర్శించనున్నారు. ఇంకా దుర్యోధన ఏకాభినయం సత్య హరిశ్చంద్ర నాటకం, కూచిపూడి భరత నాట్యం, తోలుబొమ్మలాట ప్రదర్శనలు జరుగును. పోస్టర్ లను శుక్రవారం దుగ్గిరాలలోని డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పురవేదిక వద్ద జాషువా కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పేద్దేటి యోహాను, పరిషత్ గౌరవ సలహాదారు షేక్ సుభాని ఆవిష్కరించారు. కవులు కళాభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కుసులూరి నాగేశ్వరరావు, పులివర్తి సుమన్, మున్నంగి ఏసుపాదం జాషువా కళాపరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

వైసీపీకి ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు జాలాది రాజీనామా

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీలో దళిత సామాజిక వర్గం వారికి ప్రాధాన్యత లేకపోగా, అవమానాలకు గురిచేస్తున్నారని ఆ పార్టీ ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు జాలాది నాగేశ్వరరావు మండిపడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కార్యక్రమాలకు సంబంధించి కనీసం సమాచారం కూడా తనకు ఇవ్వటం లేదని వాపోయారు. కేవలం దళిత సామాజిక వర్గానికి చెందిన వాడిననే తనను అవమానాలకు గురిచేస్తున్నారని తెలిపారు. పార్టీలో ఓ అగ్రకుల వర్గం వారు దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తనను మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి మునుగుతోందంటూ విష ప్రచారాన్ని చేయటం వైసీపీలో సాధారణమైపోయిందన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతున్న సమయంలో ఇది ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. రాజధాని అమరావతిలో దళితులు ఎక్కువగా ఉన్నందునే ఈ విధమైన విష ప్రచారానికి వైసీపీ తెరతీసిందని ఆరోపించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని వైసీపీ కుట్రలు పన్నిందన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తన పదవికి, వైసీపీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆత్మకూరులో మంత్రి నారా లోకేష్ గోల్డ్ హబ్ ఏర్పాటు చేస్తున్నారని, దీనివలన ఎన్నో వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. టీడీపీ హయాంలో దళితులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని ప్రశంసించారు. వైసీపీలో ఇదే విధమైన నిర్లక్ష్య సంస్కృతి కొనసాగితే ఆ పార్టీ మనుగడ కష్టమని తేల్చిచెప్పారు. ఈ సమావేశంలో చిట్యాల శీను, కొమ్ము సామ్యూల్, సంపత్, చిట్యాల పెద్ద శ్రీనివాసరావు, కొండపల్లి మధుబాబు, ప్రభాకర్, ధర్మారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు కన్నుమూత

విశాలాంధ్ర-దుగ్గిరాల: స్వాతంత్ర సమరయోధుడు,శతాధిక వృద్ధులు సంక పూర్ణచంద్రరావు (104) ఈమని గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. ఉప్పు సత్యాగ్రహం, గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న పూర్ణచంద్రరావుకి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఇద్దరు కుమారులు మృతి చెందగా మూడో కుమారుడు కుమార్తె దగ్గర ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్ణ చంద్రరావు మృతికి పలువురు నాయకులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

న్యాయవ్యవస్థలో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలి : కేసన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నిమ్న వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించేలా చూడాల్సిన న్యాయవ్యవస్థలో ఓబీసీలకు రిజర్వేషన్లు నామమాత్రంగా అమలు చేయడాన్ని బీసీ న్యాయవాదులతో పాటు, మొత్తం బీసీ సమాజం నిరసిస్తుందని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల్ కమిషన్ సిఫారసుల మేరకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు అమలుతున్నాయని, కానీ న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయకపోవడం దారుణమన్నారు. శాసన, కార్య నిర్వాహక న్యాయవ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉండి, సమన్వయం, సమతౌల్యతలతో పని చేయాల్సిన తరుణంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు న్యాయ, శాసన వ్యవస్థలలోని ఉద్యోగాలలో కూడా తప్పనిసరిగా 27 శాతం రిజర్వేషన్లను అమలు జరపాల్సిందేనన్నారు. అలాగే ఓబీసీల జనాభా దామాషా మేరకు చట్టసభలలో రిజర్వేషన్ల కోసం, మహిళా రిజర్వేషన్లలో ఓబిసి మహిళలకు సబ్ కోటా కోసం, దశాబ్దాల తరబడి దేశవ్యాప్తంగా ఓబీసీ సంఘాలు పోరాడుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు, జిల్లా కోర్టు లలోని ఉద్యోగ నియామకాలలో బీసీ న్యాయవా దులకు తగు ప్రాధాన్యత నివ్వడం లేదన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా, గవర్నమెంట్ ప్లీడర్లుగా, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లుగా, స్టాండింగ్ కౌన్సిళ్ల నియామకాలలో బీసీ న్యాయవాదుల ప్రాతినిధ్యం చాలా స్వల్పంగా ఉందన్నారు. ఈ నియామకాలన్నీ రాజకీయ ఒత్తిడిలతో కేవలం ఆధిపత్య పెత్తందారీ వర్గాలకు చెందిన న్యాయవాదులనే నియమిస్తారన్నారు. న్యాయవ్యవస్థ లోని వివిధ విభాగాలలో, బీసీ న్యాయవాదుల దామాషా మేరకు పలు నియామకాలలో అవకాశం కల్పించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణంలో శుక్రవారం ఓవర్ బ్రిడ్జిపై రేపల్లె నుంచి వస్తున్న లారీ, నిడుబ్రోలు వైపు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ ఇంజిన్, లారీ రెండుగా విడిపోయాయి. బ్రిడ్జి సైడ్ వాల్ కూడా పాక్షికంగా దెబ్బతింది. స్థానికుల కథనం ప్రకారం, లారీ డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు తెలిసింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ప్రాణనష్టం జరగలేదు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

శానిటేషన్ విభాగాన్ని సందర్శించిన చైర్మన్

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పట్టణంలోని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ షేక్ రసాని డివిజన్ వన్ శానిటేషన్ విభాగాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో ఆయన శానిటరీ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ సమస్యలను, అవసరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. సిబ్బంది చెప్పిన సమస్యలను శాసనసభ్యులు, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణంలో పరిశుభ్రతలో పారిశుధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. వారి సంక్షేమం కోసం మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్ రమణారావు, మేస్త్రీలు,సిబ్బంది ఉన్నారు.

మెగాభిమానుల్లో సేవాస్ఫూర్తిని నింపిన చిరు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: కలలుగన్న పిల్లాడి నుంచి కోట్ల హృదయాల రారాజు మెగాస్టార్ చిరంజీవి అని, చిరంజీవి స్ఫూర్తితో పాఠాలు నేర్చుకుందామని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా చిరంజీవి అభిమానులకు, జనసైనికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరంజీవి సినీ ప్రయాణం కేవలం బాక్స్ ఆఫీస్ రికార్డుల వరకే పరిమితం కాలేదని, ఆయన స్థాపించిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతున్నాయని, రక్తదాన ఉద్య మంలో ఆయన సృష్టించిన విప్లవం చెదరిపోని చరిత్ర అని అభివర్ణించారు. చిరంజీవి కష్టాల్లో ఉన్నవారికి సాయం చేసే ఆపద్బాంధవుడని వెల్లడించారు. రక్తం అందక ఎవరూ మృతి చెందకూడదనే సదాశయంతో రక్తదానం చేయాలని పిలుపునిచ్చిన చిరంజీవి మాటే శాసనంగా మెగాభిమానులు నిత్యం రక్తదానం చేస్తూనే ఉన్నారని వెల్లడించారు. జనసైనికులు, మెగా అభిమానులు చిరంజీవి, పవన్ కళ్యాణ్, నాగబాబు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

విద్యార్థులకు ప్రోత్సాహక నగదు అందజేత

విశాలాంధ్ర-కారంపూడి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ప్రతిభ గల 20 మంది విద్యార్థులకు రూ.50వేల నగదును బయోస్టాడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ఎండిఓ వై.సురేష్ శుక్రవారం అందచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించాలనే సంకల్పంతో తమ కంపెనీ విద్యార్థులకు ఉపకార వేతనాలుగా అందజేస్తున్నామని తెలిపారు. హెచ్ఎం శేషిరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నగదు పంపిణీ చేసినందుకు విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున అభినందనలు తెలిపారు. ఏరియా డిస్ట్రిబ్యూటర్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు, షేక్ బాజీ, ఉపా ధ్యాయులు రఘు, గోవిందరాజు, స్వర్ణ రాజు, పిన్నెల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

ఈ-క్రాఫ్ నమోదు పూర్తి చేయలి

విశాలాంధ్ర-దుర్గి: సకాలంలో పంట నమోదు పూర్తి చేయాలని మండల వ్యవసాయాధికారి వై అమీర్ రెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఆయన అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద డబ్బులు పడని రైతులు నుంచి జిరాక్సులు సేకరించాలని, ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు రంగా నాయక్, కిశోర్, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర-దాచేపల్లి: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం వ్యాధి నిరోధక టీకాలు చేశారు. 5 నుంచి 16 సంవత్సరాల లోపు విద్యార్థులు దాదాపు వేయి మందికి ధనుర్వాతం, కంఠసర్పి వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు చేశారు. వైద్యులు షేక్ షాహిద్ సుల్తానా, మధు, ఆరోగ్య విస్తరణాధికారి పట్టాభి, సూపర్ వైజర్లు లక్ష్మయ్య, సరస్వతి, మేరీ కుమారి, లలిత కుమారితో పాటు సిబ్బందితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంఈఓను సన్మానించిన ఎస్టీయూ నేతలు

విశాలాంధ్ర-దాచేపల్లి : ఎంఈఓ-1గా శ్రీనివాసరెడ్డి శుక్రవారం బాధ్యతలు అందుకున్నారు. పిల్లుట్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా చేస్తున్న ఆయన ఇన్చార్జ్ తీసుకున్నారు. దాంతో ఎస్టీయూ సంఘ నేతలు, ఉపాధ్యాయులు ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు.

ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని ఏ విభాగం అధికారులు అయినా తమ వద్దకు సమస్యలతో వచ్చే ప్రజల్ని మళ్లీమళ్లీ తిప్పించుకోకుండా పనులు పూర్తిచేయాలని, అప్పుడే వారిపై పెట్టుకున్న నమ్మకానికి అర్థం ఉంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతి సమస్య అధికారులు, ఉద్యోగులు వీలైనంత వరకు స్వయంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపడం అవసరమని స్పష్టం చేశారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు నేరుగా ఆయన్ను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వారికి అండగా ఉంటామని, పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్, రెవెన్యూ, తాగునీటి సహా వివిధ సమస్యలపై 48 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ.. అధికారులు ప్రజలతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణ చేయించుకోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేగంగా స్పందించడం వారి ప్రాథమిక బాధ్యతని గుర్తించాలని స్పష్టం చేశారు. ప్రజాదర్బార్‌కు వచ్చే అర్జీలపై తమ కార్యాలయం నుంచి కూడా ట్రాకింగ్ ఉంటుందని, వివిధ శాఖల మధ్య సమన్వయంతో చేయాల్సిన పనులపై సమీక్షలు కూడా నిర్వహిస్తునే ఉంటామన్నారు. అది గుర్తు పెట్టుకుని పనిచేస్తే వ్యక్తిగతంగా అధికారులకు, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందన్నారు.

ఉత్తమ ఏపీడీ మల్లిఖార్జునరావుకు సన్మానం

విశాలాంధ్ర-దుర్గి : జిల్లా నీటి యాజమాన్య సంస్థ గురజాల క్లస్టర్ ఇన్చార్జి సహాయపడక సంచాలకులు, దుర్గి ఏపీఓ కొరటా మల్లిఖార్జునరావు విధుల్లో అందించిన సేవలకు గాను 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఏపీడీగా అవార్డుకు ఎంపికై కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న సంగతి తెలిసిందే. స్థానిక ఉపాధి కార్యాలయంలో శుక్రవారం కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు సన్మాన కార్యక్రమం తలపెట్టారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత మల్లిఖార్జునరావు, ఎంపీడీఓగా పని చేసిన శివప్రసాద్, ప్రస్తుత ఎంపీడీఓ సత్యప్రసాద్‌ను శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్, లింగా రమేష్, యాగంటి నరేష్, మండల వ్యవసాయాధికారి అమీర్ రెడ్డి, కారంపూడి ఏపీఓ కట్టా నాగేశ్వరరావు, టీఏలు గోవింద్ నాయక్, విజయకుమారి, బీఎఫ్ టి శిరీష, ఫీల్డ్ అసిస్టెంట్లు గరిణె రమేష్, కంటెం రామబ్రహ్మ రాజు, తుర్లపాటి శ్రీనివాసరావు, కండె నాగేశ్వరరావు, నాగేండ్ల రమేష్, కోమ్ము ఆంధ్రయ్య, పాలెం కోటేశ్వరరావు, ముత్తినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈఎన్‌టీ హాస్పిటల్‌లో లైవ్ సర్జరీ వర్క్‌షాప్

విశాలాంధ్ర-నరసరావుపేట: కొండవీటి ఈఎన్‌టి హాస్పిటల్‌లో శుక్రవారం ఈఎన్‌టీ జూనియర్ డాక్టర్ల కోసం సెకండ్ హ్యాండ్స్ ఆన్ సర్జరీస్ వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించారు. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ ఇఎన్టీ జూనియర్ డాక్టర్లకు లైవ్ సర్జరీ వర్క్‌షాప్ నిర్వహించడం అత్యంత ఆనందదాయకమని, ఇలాంటి కార్యక్రమాలు యువ వైద్యులకు ఆచరణాత్మక అనుభవాన్ని, నైపుణ్యాన్ని అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. ఇటువంటి వర్క్‌షాప్‌లను మరింతగా ప్రోత్సహించాలని, వీటి ద్వారా వైద్య రంగంలో నాణ్యమైన సేవలు అందించేందుకు యువ వైద్యులు సన్నద్ధమవుతారని ఆయన అన్నారు.ఈ వర్క్‌షాప్‌లో వినుకొండ, కాకినాడ, తాడిపత్రి, త్రివేంద్రం, వరంగల్‌ల నుంచి జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. వీరు లైవ్ సర్జరీల ద్వారా ఆచరణాత్మక శిక్షణ పొందే అవకాశం కలిగింది. ఈ కార్యక్రమం యువ వైద్యులకు వారి నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి, తాజా వైద్య పద్ధతులను అర్థం చేసుకోవడానికి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమం ఆర్గనైజర్ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శుక్రవారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, మరమ్మతుల కోసం అవసరమైన నిధుల విడుదల కోసం మంత్రిని కోరారు. నరసరావుపేట మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పన, ప్రజల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి నిధులు కీలకమని అరవింద బాబు మంత్రికి వివరించారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మరమ్మతులకు తక్షణ నిధుల అవసరాన్ని ఆయన చెప్పారు. ఈ విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు. నరసరావుపేట మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదల చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. అయితే ఈ పనులకు సంబంధించిన వివరణాత్మక ప్రతిపాదనను పురపాలక శాఖకు పంపించాలని మంత్రి ఎమ్మెల్యేను కోరారు. ఈ ప్రతిపాదన ఆధారంగా నిధుల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి పురపాలక శాఖకు సమర్పించనున్నట్లు ఆయన వెల్లడించారు.

న్యాయవాదులతో జడ్జి సమావేశం

విశాలాంధ్ర-గురజాల: మండల సేవాధికార సంస్థ చైర్మన్, 10వ అదనపు జిల్లా జడ్జి జి.ప్రియద ర్శిని అధ్యక్షతన కోర్టు భవనాలలో న్యాయవాదులతో శుక్ర వారం సమీక్షా సమావేశం జరిపారు. ఈ సమావేశంలో సెప్టెంబర్ 13న జరు గు జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులు, బ్యాంకు కేసులు, చెక్ బౌన్స్ కేసులు,వాహనం ప్రమాదం కేసులు, ముందస్తు వాజ్యములను, ఇతర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించడానికి న్యాయవాదులు కృషి చేయాలని జడ్జి ప్రియదర్శిని అన్నారు.అలానే మధ్య వర్తిత్వం కేసులు కూడా పరిష్కరించవన్నారు. ఈ సమావేశంలో సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు, పిడుగురాళ్ల సివిల్ జడ్జి ప్రవల్లిక, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆటిజం చిన్నారులకు కొత్త ఉపకరణాలు: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని ఆటిజం చిన్నారులకు రెండు నెలల్లో కొత్త పరికరాలు, ఉపకరణాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లల విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోందని, వారికి కావాల్సిన అన్ని వసతులు, ఆర్థిక సహాయాలు కూడా లభించేలా చేస్తున్నామని అన్నారు. లయోల ఇంగ్లీష్ మీడియం పాఠశాల(జీవాలయం)లో శుక్రవారం పాఠశాల విద్యా శాఖ- సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటిజం చిన్నారుల కోసం టీడీపీ గత ప్రభుత్వంలోనే ప్రత్యేక ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యలో అయిదేళ్ల వైకాపా పాలనలో అది కూడా నిలిపివేయడం దుర్మార్గం అన్న జీవీ ఇప్పుడు రూ.3వేల సాయాన్ని రెట్టింపు చేసి రూ.6 వేలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులైన చిన్నారుల విషయంలో మంత్రి నారా లోకేష్ ఎంతో మానవత్వంతో ఆలోచించి భవిత కేంద్రాల ద్వారా విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆటిజం పిల్లలకు మంచి విద్యను అందించాలని 33 రకాల యాప్‌లు లోడ్ చేసిన ట్యాబ్‌లు ఉచితంగా ఇస్తున్నారని, వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వేతనాలు పెంచాలి: లలిత

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలుగా, రాష్ట్ర ప్రభుత్వం 6 సంవత్సరాలుగా ఎటువంటి గౌరవ వేతనాలు పెంచకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తక్షణమే వేతనాల పెంపుకు ప్రభుత్వాలు కృషి చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత డిమాండ్ చేశారు. గుంటూరు మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డితో ఆయన కార్యాలయంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ అనుబంధ అంగన్‌వాడీ సంఘాలు పలు అంశాలపై ఈ నెల 21వ తేదిన చర్చించడం జరిగిందన్నారు. ఈ చర్చలలో కమిషనర్‌తో పాటు జేడీ, ఏడీ తదితరులు పాల్గొన్నారని చెప్పారు. రోజురోజుకు పనిభారం పెంచుతూ వర్కర్లు, హెల్పర్లను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. యాప్స్‌ను సవరించాలని కోరామన్నారు. 2జీబీ మొబైల్స్ పనిచేయని కారణంగా ఈ నెల 4న మొబైల్స్‌ను ప్రభుత్వానికి ఇచ్చామని సమావేశం దృష్టికి తీసుకువెళ్ళినట్లు చెప్పారు. తక్షణమే 42 రోజుల సార్వత్రిక సమ్మె మినిట్స్ కాపీలో పొందుపరచిన వేతనాల పెంపు, గ్రాడిటీ చెల్లింపులు, సంక్షేమ పథకాల అమలు, 5జీబీ మొబైల్స్, చనిపోయిన వారికి మట్టి ఖర్చులు వెంటనే చెల్లించడం, సెంటర్లకు సోనామసూరి బియ్యం, నాణ్యమైన సరుకులు సకాలంలో సెంటర్లకు చేర్చడం వంటి ప్రధాన అంశాలపై చర్చించామన్నారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. తొలుత మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించినందుకు కూటమి ప్రభుత్వానికి, శాఖ మంత్రి, అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుజరాత్ న్యాయస్థానానికి, న్యాయమూర్తులకు, గుజరాత్ రాష్ట్ర అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు లలిత అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో డి.రత్నకుమారి, ఎస్‌డీ సాబిర, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా పార్వతమ్మ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: బీసీ భవన్‌లో ఉన్న విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో వేద పండితుల ఆశీర్వాద వచనాలతో విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్‌గా కమ్మరి పార్వతమ్మ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యంగా వారికి ప్రత్యేక గుర్తింపుతో పాటు వారి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్ విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబును దృష్టికి తీసుకువెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణులు చేతివృత్తుల మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వారికి ప్రభుత్వం ద్వారా వచ్చేటువంటి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం తనకు ఇచ్చినటువంటి బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహిస్తారని ఆమె తెలిపారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో మెరిసిన నిర్మల ఫార్మసీ విద్యార్థులు

విశాలాంధ్ర-మంగళగిరి : నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో మరోసారి ప్రతిభను చాటుకున్నారు. విజయవాడలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఈ నెల 21న నిర్వహించిన ఎన్‌సీఈపీఎస్ హ్యాకథాన్-2025లో బి.ఫార్మసీ తృతీయ సంవత్సరం విద్యార్థినులు జి.షకీనా, వి.వెంకట సాయి పద్మిని తమ వినూత్న ఆలోచన 'ఇన్ఫ్యూజన్ సేఫ్టీ సెన్సార్' అంశంపై ప్రజెంటేషన్ చేసి ప్రథమ బహుమతితో పాటు రూ.10 వేలు నగదు బహుమతి అందుకున్నారు. అధ్యాపకురాలు ఎం.శాంతి మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ వైద్యరంగంలో ముఖ్యంగా మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగుల చికిత్సలో, అలాగే సాధారణ చికిత్సల్లోనూ ఎంతో ఉపయుక్తమని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ నిర్వహించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో

E.P. No. 82/2023, E.P. No. 89/2011, O.S. No. 83 / 2010

బిట్వీన్,

1. బత్తుల వెంకటేశ్వర్లు. ...పిటిషనర్.

వర్సెస్

2. దేవళ్ళ గోవిందు. ...రెస్పాండెంట్.

To,

దేవళ్ళ గోవిందు, తండ్రి. వీరయ్య, హిందూ, 48 సంవత్సరములు, లారీ డ్రైవర్, నారాయణపురం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో శ్రీ కోర్టు వారు నీకు ఎన్ని మార్లు నోటీసులు పంపినసూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు వాయిదాను ది.10/9/2025కు నీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున నీవు పై తేదీన పైకోర్టులో ఉ॥గం॥10:30ని॥లకు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని హాజరై నీ యొక్క అక్షేపణలను తెలియజేసుకొనవల్సింది. లేని యెడల కేసును నీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వాయిదా తేదీ :10/9/2025.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జె. నాగేశ్వరరావు, బి.కాం, బి.ఎల్.
వాది తరపు న్యాయవాది,రామాటాకీస్ దగ్గర, మాచర్ల-522426.
సెల్ నెం : 9440450973

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) మాచర్ల వారి కోర్టులో

O.S. No. 109 / 2023

బిట్వీన్,

అడిగొప్పల చెన్నకేశవ చార్యులు ....వాది

వర్సెస్

కాటం సైదారావు. ....ప్రతివాది

To,

కాటం సైదారావు తండ్రి వేలాద్రి, హిందూ, 45 సంవత్సరములు, ప్రైవేటు వర్కు మరియు వడ్డీ వ్యాపారం, R/o.తాళ్లపల్లి గ్రామం, మాచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు నీకు ఎన్ని మార్లు సమన్లు పంపినసూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు వాయిదా ది.23/9/2025కు నీ యొక్క హాజరు నిమిత్తం వేసినారు. కావున పై తేదీన పై కోర్టులో ఉ॥గం॥ 10:30ని॥లకు స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై నీ యొక్క ఆక్షేపణలను తెలియజేసుకొనవలసింది. లేనియెడల కేసును నీ పరోక్షంగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా తేది : 23/09/2025.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జె. నాగేశ్వరరావు, బి.కాం, బి.ఎల్.
వాది తరపు న్యాయవాది,రామాటాకీస్ దగ్గర, మాచర్ల-522426.
సెల్ నెం : 9440450973

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR

(Application for reference of a Dispute to Arbitration)

DISPUTE No. 57 / 2024

Between:

M/S Margadarsi Chit Fund Pvt.Ltd., Rep.by its Senior Manager, Arundelpet Branch, Guntur. ......Disputant

and

Mr.K.Venkatesh & Others ....Opponents

Opponent No 1: Mr.Kasimahanti Venkatesh, S/o.Nageswara Rao, Prop., M/s.Ramakrishna Best Tea Stall, Opp. Guntur Busstop, Main road, I Land centre, Ponnuru (Po&M), Guntur Dist.

Opponent No. 3: Mr. Dakkumadugula Balaiah, S/o Venkaiah, Jr. Asst., O/o. Asst.Director of Agrl., Narasaraopet (Po&M), Palnadu Dist.

Please take notice that the above dispute is filed against opponents for recovery of amount. The Opponent No.1& 3 has not take the court notices from Hon'ble Deputy Registrar of chits, Guntrt. Hence the suit is posted to 26.08.25 for appearence of you before the Deputy Registrar of Chits, Guntur at 10.30 AM by person or through an Advocate. If you are fail to attend so, the matter will be heard and decided exparte basis on the material available.

(By the Order of the Hon'ble Deputy Registrar of Chits, Guntur)

Hearting Date:26.08.25

FOREMAN/SR.BRANCH MANAGERM/S
Margadarsi Chit Fund Pvt.Ltd., Arundelpet Branch, Guntur.9618771325, 9885181858.

CHANGE OF NAME

I, **MOHAMMAD YUSUF ALI** (Old Name), S/o. **MOHAMMAD MOULANA**, Resident of D.No: 9-228, Jakeer Hussain Street, Chilakaluripet, Palnadu District - 522616, Andhra Pradesh. I have changed my name as **MOHAMMAD YOUSUF ALI** (New Name) S/o. **MOHAMMAD MOULANA**. Hereafter my name is known as **MOHAMMAD YOUSUF ALI** (New Name) S/o. **MOHAMMAD MOULANA**.

CHANGE OF NAME

I, **GUDIBANDLA SONY** (Old Name), D/o. **GUDIBANDLA SHUBAKAR RAO**, Resident of D.No: 7-20-218, 10th Lane, Sarada Colony Near Water Tank, Guntur, Guntur District - 522002, Andhra Pradesh. I have changed my name as **SONYA GUDIBANDLA** (New Name) D/o. **GUDIBANDLA SHUBAKAR RAO**. Hereafter my name is known as **SONYA GUDIBANDLA** (New Name) D/o. **GUDIBANDLA SHUBAKAR RAO**.

CHANGE OF NAME

I, **FATHIMA SYED** W/o. **China John Babu Syed**, residing at Door No.8-131, Kornepadu Village, Vatticherukuru Mandal, Guntur District, Andhra Pradesh - 522017, India, have changed my name from **FATHIMABI SYED** to **FATHIMA SYED** vide affidavit dated 14/08/2025 before Advocate & Notary.

గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : కొలకలూరులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పి.యం.ఎస్.యం.ఎ కార్యక్రమం శుక్రవారం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పౌష్టికాహారం వలన కలిగే ఉపయోగాలు చెప్పారు. అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నీరద 60 మంది గర్భవతులకు పౌష్టికాహార కిట్‌ను అందచేశారు. అనంతరం గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో తెనాలి డిప్యూటీ డిఎం హెచ్ ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ అమర్తలూరు శ్రావణ్‌బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చెన్నంశెట్టి వెంకటసుబ్బారావు, డాక్టర్ యు.దిలీప్, సూపర్వైజర్లు వావిలాల సీతారామశాస్త్రి, ఏఎన్.ఎం.లు యం.యల్.హెచ్.పిలు ఆశాకార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

'మెగాస్టార్' జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గట్టుమల్ల బద్రి, తోట పవన్‌ల ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువులో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళి, జనసేన పార్టీ జిల్లా ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ శిఖ బాలు ముఖ్య అతిథులుగా హాజరై య్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. జనసేన నాయకులు ఆళ్ల హరి, కొమ్మ వాసు, కిరాక్ మనీ, శ్రీకాంత్, కోటేశ్వరరావు, సూర్య, ఆరేపత్తుల అనిల్ కుమార్, ధూళిపూడి సుబ్బారావు, నూకల సత్యనారాయణ పాల్గొన్నారు.

చిరంజీవిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలను అర్బన్ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై కేకును కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత చిరంజీవిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని అనడానికి చిరంజీవి ఆదర్శమని సూచించారు. యర్రగొప్పు నాగేశ్వరరావు, చెన్నంశెట్టి చక్రపాణి(రిటైర్డ్ ఎస్పి)రాగం సదాశివరావు, మేకల బాబురావు, ఎడ్ల రమేష్, తోట అక్కి, గుర్రాల రంగారావు, పొగుల చంటి తదితరులు పాల్గొన్నారు.

LOSS OF PASSPORT

I, **MOHAMMED RAFEEQ**, S/o. **Mohammed Khaseem**, R/o. D.No. 18-5-9/c, 1st line, Ahmed Nagar, chinna Bazaar, Guntur.A.P. I lost my original **passport No. J6325889** has been lost by me while I am going to Xerox Celner in my house to Chowtra center by my two wheeler and inspite of my best efforts I am unable to trace it and it is lost beyond recovery. If any one found infrom me. **Cell :9032911924**

అంతరిక్ష విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం మూడు రోజుల ఉత్సవాల సందర్భంగా స్థానిక భారతపేటలోని గుంటూరు మున్సిపల్ హైస్కూల్లో విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానంపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రయాన్-3 చంద్రునిపై విజయవంతంగా దక్షిణ ధృవంపై ల్యాండ్ అయిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 23న అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అంతరిక్ష రంగంలో అనంతమైన అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అంతరిక్ష విజ్ఞానంపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పిన విద్యార్థినులు లావణ్య, వాసవి, ఇంద్రాణి, మేరిగ్రేస్, బాలురు విజయ్, ఎస్‌కె అసీఫ్‌లకు స్పేస్ సైన్స్ పోస్టర్, చిల్డ్రన్స్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా పోస్టర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి మంజరి అందజేశారు.

99 టి కేఫ్ ప్రారంభించిన జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన నూతనంగా 99 టి కేఫ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. వారితో పాటు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్‌పిఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ ఎక్కౌంట్ నెం. MHFLPROCHI00005008161 1. యామినేని రాంబాబు 2.వీరంకి సావిత్రి	13-జూన్ 2024	13-జూన్ -2024 నాటికి రూ.8,33,820.47/-	19-ఆగస్టు -2025

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: గుంటూరు జిల్లా, తెనాలి రిజిస్ట్రేషన్ డివిజన్, రేపల్లె సబ్-డివిజన్ ప్రదేశము, డిండి గ్రామపంచాయతీ ఏరియా డిండి గ్రామం, సర్వే నం.: 54/2 నందుగల ఎసి 0.78 సెంట్ల సెటిల్‌మెంట్ ఆస్తి మొత్తంగా. **హద్దులు:** తూర్పు: పంచాయతీరోడ్డు, దక్షిణం: నా మిగిలిన భూమి (యామినేని మంగమ్మ) పడమర: సొంటి వెంకయ్య మరియు ఇతరుల భూమి, ఉత్తరం: గుడిపల్లి వెంకటేశ్వరరావు మరియు ఇతరుల భూమి. పై సరిహద్దుల పరిధిలో ఇది 726 చదరపు గజాలు (లేదా) 606.936 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. ఈ భూమి డిండి గ్రామ పంచాయతీ డోర్‌నం.:1-54/ఎ కి ఆనుకుని ఉన్నది.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 23 ఆగస్టు, 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

విశాలాంధ్ర శనివారం 23 ఆగస్టు। 2025

సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: ఒంగోలులో ఈనెల 20 నుంచి 25వరకు జరగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ ఏరియా కార్యదర్శి తాళ్లూరి బాబురావు కోరారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ సీపీఐ వంద వసంతాలను పురస్కరించుకొని ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతారన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 20నుంచి 24వ తేదీ వరకు ఒంగోలు కళా ఉత్సవాల పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెయ్యి మందికి పైగా కళాకారులు పాల్గొంటారన్నారు. 23న భారీ ప్రజాప్రదర్శన, బహిరంగ స భ ఉంటుందని చెప్పారు. ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు, ప్రజల పక్షాన ఎర్రజెండా పోరాడుతుందని వివరించారు. నిరంతరం పేద, బడుగు, బలహీన వర్గాలు, కార్మిక కర్షకుల కోసం నేటికీ అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీలో సభ్యులమై ఉండడం గర్వకారణం అని, ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టులుగా సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయం దురాక్రమణలపై పోరాటం చేయాలని, అప్పుడే నిజమైన కమ్యూనిస్టు అని తెలియజేశారు. కార్మికులు కర్షకులు హక్కుల గూర్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం జరిగిన అనేక ప్రజా ఉద్యమాలను భారతకమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపిందని, పెట్టుబడిదారి విధానానికి, దోపిడీకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక కర్షక ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఆయా అంశాలపై రాష్ట్రమహాసభల్లో చర్చించి పోరాటాలకు దిశా నిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి బొంత ధనరాజ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని, వేలూరు గ్రామ కార్య దర్శి ఎలిక శ్రీనివాసరావు, నాయకులు మల్లికార్జున్, షేక్ నన్నే, సయ్యద్ నానా పాల్గొన్నారు.

ఒంగోలు సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడికొండ :

ఒంగోలు నగరంలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు కోరారు. ఈ మేరకు అడ్డరోడ్డులో శుక్రవారం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఒంగోలు పట్టణంలోని నెల్లూరు బస్టాండ్ నుంచి మున్సిపల్ గ్రౌండ్ వరకు మహా ప్రదర్శన అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పచ్చల సాంబశివరావు, వ్యవసాయ కార్మిక జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావు, రేపూడి శ్రీనివాసరావు, గుర్రంకొండ సత్యానందం, దామినేని పద్మారావు పాల్గొన్నారు.

ఒంగోలుకు తరలిరండి: సీపీఐ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఈ నెల 23న నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో జరుగుతున్న సీపీఐ రాష్ట్ర మహాసభలకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం తాడేపల్లి సీపీఐ కార్యాలయం(నీలం రాజశేఖర్ రెడ్డి భవన్)లోఆయన మాట్లాడుతూ ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు ఒంగోలు నగరంలో భారీ ప్రజా ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు, ప్రతిపక్షంలో ఉన్న జగన్‌మోహన్ రెడ్డిలు మోదీ విధానాలను ప్రశ్నించకపోవడం, కనీసం నోరుమెదిపే పరిస్థితి లేదని, ఈ స్థితిలో ప్రజల కోసం ప్రజా పోరాటలను మరింత విస్తృతం చేయాల్సిన బాధ్యత సీపీఐతో పాటు వామపక్షాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, శీలం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ (డిఎంహెచ్ఓ) అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి గుంటూరు పట్టణంలోని అమృత, యాంజియో కేర్, తాక్కెళ్లపాడు నందలి కిమ్స్ చక్ర ఆసుపత్రులను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ధరల పట్టికలు లేకపోవుటం..వెంటిలేషన్ సదుపాయం లేని పలు హాస్పిటల్స్ వారికి నోటీసులు జారీ చేశారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అల్లోపతి యాక్ట్‌ను అతిక్రమించిన ఆసుపత్రులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులు నాణ్యమైన సేవలు అందించి ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కార్యాలయం సిబ్బంది చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం పరితపిస్తూ పేదల పక్షాన నిలబడి వారి వారి హక్కుల కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ సీపీఐ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అమరావతిలో ఏర్పాటుచేసిన సీపీఐ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సభకు పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునుగోటి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పోరాటం చేస్తూ దేశ సంపదను దోచే కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించే కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని 23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే బహిరంగ సభ మహా ప్రదర్శనకు ఈ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల పక్షపాతి నిరుపేద హృదయాల్లో స్థిరత్వాన్ని పదులపరుచుకున్న కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు విజయవంతం అయ్యేందుకు మన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో సీపీఐ సభ్యులు, సానుభూతిపరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వెంకటేశ్వర్లు, మంత్రాలు, వీరయ్య, సతీష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు వారంతా శుక్రవారం నగర పంచాయతీ కమిషనరు వెంకటేశ్వర్లును కలిసి విన్నవించారు. అంతర్గత రోడ్లతో పాటు మురుగు కాల్వలు నిర్మించాలని, విద్యుత్, తాగునీరు తదితర వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అనంతరం ఇక్కడకు కొత్తగా వచ్చిన ఈ కమిషనరును అందరూ కలిసి ఘనంగా సన్మానంచారు. వారిలో వట్టెపు నాగేశ్వరరావు, నాగెండ్ల యేషయ్య తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర-మాచర్ల: ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ కొమెర వీరస్వామి భవన్‌లో శుక్రవారం మహాసభల గోడ ప్రతులను ఆయన ఆవిష్కరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వంద సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటాలు చేసి ఎందరో పేద బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు కుట్రపూరిత రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయన్నారు. కార్మికుల శ్రమను దోచుకునేలా కొత్త చట్టాలను తెరపైకి తీసుకురావడం దుర్మార్గమన్నారు. సంక్షేమం ఉపాధి కల్పనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో ప్రజల పక్షాన పోరాడేందుకు ఎన్నో కీలక అంశాలపై సిపిఐ జాతీయ నాయకుల ఆధ్వర్యంలో తీర్మానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మహాసభలను విజయవంతం చేసేలా కార్మికులు, ప్రజలు, అభిమానులు భారీగా తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో టౌన్ సెక్రటరీ మిద్దె పోగు బాబురావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు నర్రా రంగస్వామి, బ్రహ్మచారి, లక్ష్మయ్య, కందుకూరి కిరణ్, కుందుర్తి వీర బ్రహ్మచారి, తాళ్లూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- పెదకూరపాడు : బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడ లాడిస్తూ దేశ స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ సీపీఐ అని పెదకూరపాడు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని 75 తాళ్లూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సభకు పెదకూరపాడు మండల సీపీఐ కార్యదర్శి పటాన్ నాగుల మీరా అధ్యక్షత వహించగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో 28వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. పేదల పక్షాన పోరాడే సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేసేందుకు ఈ ప్రాంత ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి నాగుల్ మీరా మాట్లాడుతూ మహాసభల సందర్భంగా ఒంగోలు నగరంలో జరిగే బహిరంగ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ళ నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, ఈశ్వరయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, ఎంఎల్ నారాయణ, ఆరు వెంకట్రావుతోపాటు సభకు అధ్యక్షత వహిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రసంగిస్తారని చెప్పారు. ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. సమావేశంలో చల్లపల్లి పానయ్య, పెదకూరపాడు పట్టణ సీపీఐ కార్యదర్శి నేలపాటి ఏసోబు, తాళ్లూరు సీపీఐ శాఖ కార్యదర్శి సిగ్గం వెంకటేశ్వరరావు, దొడ్డ రాజు, కాకుమాను రాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు.

ప్రయాణికుల భద్రతకే ట్రాఫిక్ పోలీస్ నెంబర్: ఎస్పీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రయాణికుల భద్రతను పెంపొందించడంతో పాటు అనధికార ఆటో డ్రైవర్లను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ ఎంతో ఉపయోగపడుతుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ అన్నారు. గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు శుక్రవారం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ నంబర్ కేటాయింపు కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ పోలీస్ నంబర్ కేటాయింపు ప్రక్రియ 2025 ఫిబ్రవరి నెలలో ప్రారంభించబడిందని, అప్పటి నుంచి 2025 జూలై వరకు మొత్తం 10,600 ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ నంబర్లు జారీ చేయబడ్డాయని చెప్పారు. ఇప్పటికీ సుమారు 5 వేల ఆటోలు ట్రాఫిక్ పోలీస్ నంబర్ పొందకుండా నడుస్తున్నాయన్నారు. ట్రాఫిక్ పోలీస్ నంబర్ పొందని ఆటో డ్రైవర్లు వెంటనే తమ సరైన ధృవపత్రాలతో ట్రాఫిక్ పోలీస్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తి చేసుకోవడానికి సెప్టెంబర్ ఆఖరు వరకు గడువు ఉందన్నారు. ఆ తరువాత ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు ఆటో డ్రైవర్లు రోడ్లపై ఆటోలు నిలుపుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, అటువంటి వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమర్ధవంతంగా, నిజాయితీగా విధులు నిర్వర్తించి, ప్రజల్లో పోలీస్ పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని ట్రాఫిక్ పోలీసులకు ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ డైవర్షన్లను కఠినంగా అమలు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలన్నారు. ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది విధులలో ఉన్నప్పుడు తప్పనిసరిగా రేడియం జాకెట్లు ధరించడం, బ్యాటన్ లైట్లు వాడడం వంటివి చేయాలన్నారు. వర్షంలో కూడా ట్రాఫిక్ విధులకు ఆటంకం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఎస్పీ రెయిన్ కోట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, ఎస్సైలు రవీంద్ర బాబు, శ్రీహరి, సాంబశివరావు నాయక్, నరేంద్ర, మదన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సులిన్ ఇంజెక్షన్లకు వీడ్కోలు

- త్వరలో అందుబాటులోకి ఇన్సులిన్ ఇన్హేలర్లు
- ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్, యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ యలమంచి సదాశివరావు
- మధుమేహ చికిత్సల్లో ఆధునిక ఆవిష్కరణలపై చర్చించేందుకు డయాబ్ ఎండో కాన్ 2025 సదస్సు
- యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక కార్యక్రమం
- సదస్సుకు హాజరుకానున్న వివిధ రాష్ట్రాల వైద్య ప్రముఖులు.. 500 మంది ప్రతినిధులు
- డాక్టర్ అమర్ పాల్ సింగ్ కు గోల్డ్ మెడల్ ప్రదానం

విశాలాంధ్ర-విజయవాడ (ఎడ్యుకేషన్): మధుమేహ వ్యాధిగ్రస్తులకు శుభవార్త. త్వరలో ఇన్సులిన్ ఇంజెక్షన్ల బాధ నుంచి విముక్తి లభించనుంది. ఇన్సులిన్‌ను సులభంగా తీసుకునేందుకు వీలుగా ఇన్సులిన్ ఇన్హేలర్లు అందుబాటులోకి రానున్నాయని ప్రఖ్యాత డయాబెటాలజిస్ట్, యలమంచి డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ (వైడీఆర్ఎఫ్) మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ యలమంచి సదాశివరావు తెలిపారు. మధుమేహ చికిత్సలకు సంబంధించిన ఆధునిక ఆవిష్కరణలు, నవీన చికిత్సా విధానాలపై చర్చించేందుకు వైడీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో డయాబ్ ఎండో కాన్ 2025 సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సదస్సు ఆగస్టు 24న లబ్బీపేటలోని హోటల్ జీఆర్టీ గ్రాండ్‌లో జరగనుందన్నారు. ఈ సందర్భంగా సూర్యారావుపేటలోని ఆరిజన్ హాస్పిటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ సదాశివరావు సదస్సు వివరాలను తెలియజేశారు. ఈ జాతీయ స్థాయి సదస్సులో వివిధ రాష్ట్రాల నుంచి వైద్య ప్రముఖులు, 500 మందికి పైగా ప్రతినిధులు పాల్గొంటారని డాక్టర్ సదాశివరావు తెలిపారు. ఆధునిక వైద్య చికిత్సలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది డాక్టర్ అమర్ పాల్ సింగ్‌కు గోల్డ్ మెడల్ ప్రదానం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. డాక్టర్ సదాశివరావు మాట్లాడుతూ, ప్రస్తుతం మధుమేహ నియంత్రణలో శరీర బరువు నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. బరువును క్రమబద్ధీకరించడం ద్వారా మధుమేహం నియంత్రణలో ఉండటంతో పాటు, గుండె జబ్బుల ప్రమాదం కూడా తగ్గుతుందని వివరించారు. కొత్తగా వచ్చిన ఇంజెక్షన్లతో స్వల్ప వ్యవధిలో 20 శాతం వరకు బరువు తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రజలు మధుమేహం గురించి ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని, అత్యాధునిక చికిత్సలతో రోగుల ఆయుర్ధాయాన్ని పెంచవచ్చని, సాధారణ మనుషుల్లా జీవించేలా చేయవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఆధునిక ఆవిష్కరణల గురించి వైద్యులకు జ్ఞానాన్ని అందించే అద్భుతమైన వేదికగా ఎండో డయాబ్ కాన్ 2025 సదస్సు నిలుస్తుందని పేర్కొన్నారు.

ఈ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నుంచి రెండు సీఎంఈ క్రెడిట్ పాయింట్లు కూడా లభించాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైడీఆర్ఎఫ్ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ హిమన యలమంచి, సెక్రటరీ ఐశ్వర్య యలమంచి, జాయింట్ సెక్రటరీ అమూల్య యలమంచి డయాబ్ ఎండో కాన్ 2025 బ్రోచర్లను ఆవిష్కరించారు.

మార్కెట్‌లోకి కెన్‌స్టార్ 5స్టార్ ఎయిర్ కూలర్

విశాలాంధ్ర-విజయవాడ: దాదాపు మూడు దశాబ్దాలుగా భారతదేశంలో అత్యంత విశ్వసనీయ బ్రాండ్ల లో ఒకటైన కెన్‌స్టార్, భారతదేశ మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎనర్జీ ఎఫిషియంట్ ఎయిర్ కూలర్‌ల ప్రత్యేక శ్రేణిని ప్రారంభించినట్లు శుక్రవారం ప్రకటించింది. ఈ కొత్త శ్రేణి కూలర్‌లు 5 ఏళ్ల వారంటీని అందిస్తూ సాటిలేని మనశ్శాంతితో కలిగిస్తాయి. ఈ సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ కొత్తగా ప్రవేశపెట్టబడిన5-స్టార్ రేటింగ్ కలిగిన కెన్‌స్టార్ కూలర్ల శ్రేణి సుస్థిరత్వం పట్ల మా అచంచలమైన నిబద్ధతకు నిదర్శనమన్నారు.ఇన్‌స్టార్ నేషనల్ సేల్స్ హెడ్ సంతోష్ భామ్రే మాట్లాడుతూ 'భారతదేశంలో మొట్టమొదటి 5 స్టార్ రేటెడ్ ఎయిర్ కూలర్ శ్రేణిని పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం మా కస్టమర్ల విశ్వా సాన్ని మరింత బలోపేతం చేస్తుంది. వారు మరింత సమాచారంతో కూడిన కొనుగోలు నిర్ణయం తీసుకోడానికి వీలు కల్పిస్తుందన్నారు.

ఐకానిక్ సుపండితో జట్టు కట్టిన ట్రాన్స్‌యూనియన్ సిబిల్

విశాలాంధ్ర-విజయవాడ: భారతీయ క్రెడిట్ వ్యవస్థపై విశ్వసనీయతను పెంపొందించేందుకు కృషి చేస్తున్న అగ్రగామి ఇన్‌సైట్స్, ఇన్ఫర్మేషన్ కంపెనీ ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఒక ప్రముఖ స్టోరీటెల్లింగ్ ఆధారిత బ్రాండ్‌తో జట్టు కట్టడంతో పాటు మరియు వినియోగదారుల ప్రచార కార్యక్రమంతో తమ 25వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోంది.ఈ సందర్భంగా ట్రాన్స్‌యూనియన్ సిబిల్ ఎండీ, సీఈవో భావేష్ జైన్ మాట్లాడుతూ సిబిల్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, గణనీయమైన ప్రాచుర్యంతో తరతరాలుగా భారతీయులను అలరిస్తున్న అమర్ చిత్ర కథతో కలిసి 'సిబిల్ కీ కహానియా' పేరిట లెజెండరీ టింకిల్ కామిక్ బుక్ స్పెషల్ ఎడిషన్ రూపొందిందన్నారు. ఇందులో చిరపరిచితమైన టింకిల్ క్యారక్టర్ సుపండితో పాటు ఆర్థిక పరిజ్ఞానం గల సిమ్రన్ అనే కొత్త ఫ్రెండు, అలాగే సిబిల్ స్కోరును వ్యక్తిరూపంలో ప్రతిబింబించే మైసిబిల్ అనే మరో క్యారెక్టరు, వెరసి రెండు కొత్త పాత్రలు ఉంటాయి. రుణ కాన్సెప్టులపై అపోహలు తొలగిస్తూ, క్రెడిట్ బ్యూరో పాత్ర, అలాగే రుణ అలవాట్లు ఏ విధంగా సిబిల్ స్కోరును ప్రభావితం చేస్తాయనే వివరాలను సరదాగా వివరిస్తోందని తెలిపారు. భారతదేశపు ఆర్థిక ప్రస్థానంలో మా వంతు పాత్ర పోషిస్తున్నందుకు గర్విస్తున్నామని, సమ్మిళితమైన, బాధ్యతాయుతమైన విధంగా రుణాలను అందుబాటులోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

విజయవాడలో కేస్ ఇండియా సరికొత్త సాంకేతికత

విశాలాంధ్ర-విజయవాడ : సీఎన్‌హెచ్ బ్రాండ్ అయిన సీఏఎస్ఈ (కేస్) కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్, విజయవాడలో తన సీఈవీ స్టేజ్ వీ-లోడర్ బ్యాక్‌హోస్ 770ఎన్ఎక్స్‌ను ప్రవేశపెట్టింది. అధిక-పనితీరు గల ఇంజనీరింగ్‌ను స్థిరత్వంతో కలపడం, వినియోగదారులు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ ప్రమాణాలు మరియు పర్యావరణ నిబంధనలకు సిద్ధంగా ఉన్నారని నిర్ధారించడంపై కంపెనీ దృష్టిని కొత్త మోడళ్లు ప్రతిబింబిస్తాయి. కేస్ విజయవాడ డీలర్‌షిప్ అయిన శ్రీనివాస ఎడిఫైస్ పవర్ సర్వీసెస్‌లో, కేస్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా, సార్క్ మేనేజింగ్ డైరెక్టర్ శలభ్ చతుర్వేది, డీలర్ ప్రిన్సిపాల్ వై వి మన్మోహన్‌తో సహా సీనియర్ కంపెనీ నాయకుల సమక్షంలో ఈ పరికరాలను ఆవిష్కరించారు. శ్రీనివాస ఎడిఫైస్ పవర్ సర్వీసెస్ నాయకత్వ బృందం చతుర్వేదితో పాటు హాజరైన వారితో కూడా సంభాషించింది.

అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌తో మరింత ఉచిత కంటెంట్ ఆఫర్ చేస్తున్న విఐ మూవీస్ అండ్ టీవీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విఐ యూజర్లందరికీ జడ్5 ఒరిజినల్స్ తొలి ఎపిసోడ్స్‌ను, లైవ్ టీవీ, న్యూ స్ట్రీమింగ్ వీక్షణ కూడా ఉచితంగా అందిస్తున్న విఐ మూవీస్ అండ్ టీవీచౌక డేటా ప్లాన్లు, విస్తృతమైన కంటెంట్ దన్నుతో భారత్‌లో ఓటీటీ వినియోగం గణనీయంగా పెరిగింది. పరిశ్రమ అంచనాల ప్రకారం 2025లో భారత్‌లో 54.7 కోట్ల మంది ఓటీటీ యూజర్లు ఉండగా, 40 కోట్ల నుంచి 44.7 కోట్ల మంది వరకు కంటెంట్‌ను ఉచితంగా, యాడ్-ఆధారిత ప్లాట్‌ఫాంలపై వీక్షిస్తున్నారు.

ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా ఏపీ

- ఏపీటీఎస్ ఎండి సూర్యతేజ - కేబీఎన్ కాలేజీలో కోడ్ స్పార్క్

-1000 మంది ప్రతినిధుల హాజరు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అద్భుతమైన యువశక్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దుకోనుందని ఏపీ టెక్నాలజికల్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం సూర్య తేజ అన్నారు. కోడ్ స్పార్క్ 20 25 పేరుతో కేబీఎన్ కళాశాలలో జాతీయ స్థాయి హ్యాక్ తాన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్య తేజ లాంఛనంగా హాక్ తాన్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అవసరం అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకోవటం కాదని, అవకాశాలని తయారు చేసుకున్న వ్యక్తి విజేతగా నిలుస్తాడన్నారు. స్టార్టప్, ఇన్నోవేషన్ రంగాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రుషికొండలో స్టార్టప్ హబ్ ఏర్పాటు చేశామని, ప్రతి విద్యార్థి దానిని సందర్శించాలని కోరారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలుగా యువతరం ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనిస్తోందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో ఏపీ టీఎస్ మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చి, సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు సూచించే దిశగా స్టార్ టాప్ లను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్, ఢిల్లీ, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 350 కి పైగా బృందాలు హ్యాక్తాన్ లో పాల్గొన్నట్లు చెప్పారు. బెస్ట్ కోడింగ్ చేసిన విద్యార్థులకు తమ కళాశాల ఐ హబ్ ద్వారా చేయూత అందించి, వారు స్టార్టప్ ప్రారంభించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాసు మాట్లాడుతూ 21వ శతాబ్దపు ప్రతినిధులుగా విద్యార్థులను తయారు చేసేందుకు తమ కళాశాల పక్షాన సాంకేతికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె. రామకృష్ణ, పి ఎల్ రమేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ షమీం తదితరులు పాల్గొన్నారు.

స్క్రీన్ అవార్డ్స్ 2025 యూట్యూబ్ తో ఒక సాంస్కృతిక మైలురాయి

విశాలాంధ్ర -విజయవాడ: దేశంలో సినిమా మరియు కథల యొక్క అత్యంత ప్రసిద్ధ వేడుకలలో ఒకటైన స్క్రీన్ అవార్డ్స్ 2025 యొక్క ధైర్యమైన పునఃరూపకల్పనను యూట్యూబ్ లో ఆవిష్కరించడానికి గర్వంగా ఉందని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయెంకా అన్నారు.ఇది మరొక అవార్డుల కార్యక్రమం మాత్రమే కాదు. స్క్రీన్ అవార్డ్స్ 2025 సంపాదకీయ విశ్వసనీయత, సాంస్కృతిక వారసత్వం మరియు డిజిటల్ పరిధి యొక్క శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుందన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ యొక్క జర్నలిజం-ఫస్ట్ ఎథోస్ మద్దతుతో, అవార్డులు సమగ్రత మరియు యోగ్యత ద్వారా నిర్వచించబడతాయి. విజేతలను స్క్రీన్ అకాడమీ ఎంపిక చేస్తుంది - నిజమైన శ్రేష్ఠతను గుర్తించడానికి కట్టుబడి ఉన్న ప్రశంసలు పొందిన చిత్రనిర్మాతలు, కళాకారులు మరియు సాంస్కృతిక స్వరాల స్వతంత్ర, లాభాపేక్షలేని సంస్థ అన్నారు.

నానో ఎరువుల వినియోగంపై కెవి కండ్రికలో డ్రోన్ వర్క్‌షాపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ కుందావారి కండ్రిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆవరణలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగంపై డ్రోన్ వర్క్‌షాపు శుక్రవారం జరిగింది. వ్యవసాయ సాగు ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం రైతులను నానో ఎరువుల వినియోగంపై ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ, పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వాడాలని రైతులను సూచించారు. ఈ విధానంలో రైతులకు పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గడంతోపాటు దిగుబడి కూడా ఆశాజనకంగా ఉంటుందన్నారు. రైతులు ఈ ఏడాది నుంచి ఒక కట్ట యూరియాకు బదులుగా ఒక బాటిల్ నానో యూరియాను వాడాలని కోరారు. నానో యూరియాను పంటలపై ఏవిధంగా పిచికారీ చేయాలో డ్రోన్ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ నంద కిశోర్ రెడ్డి, ఐలా అగ్రి అండ్ దక్షా డ్రోన్ ఎంటర్‌ప్రెన్యూర్స్, కెవి కండ్రిక సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల బాల్ బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరం ప్రారంభం

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్డులోని నిర్మల ఐసీ ఎస్‌ఈ స్కూల్ క్యాంపస్ నందు ఉమ్మడి గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ మహిళా జట్టు, సబ్ జూనియర్ బాలికల జట్టుకు శిక్షణ శిబిరాన్ని నిర్మల విద్యాసంస్థల సుపీరియర్ సిస్టర్ సిసిలీ ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి మాట్లాడుతూ. కోచింగ్ క్యాంపులో బాగా మెలుకువలు నేర్చుకొని రాష్ట్రస్థాయి పోటీలలో రాణించాలని అన్నారు. ఈ కోచింగ్ క్యాంపు నందు ఉమ్మడి గుంటూరు జిల్లా నుండి 24 మంది పాల్గొంటున్నారని కోచింగ్ క్యాంప్ నిర్వాహకులు జిల్లా జాయింట్ సెక్రెటరీ జోనా నాయక్ తెలిపారు. ఈ కోచింగ్ క్యాంపుకు ఎంఎస్ ఎలక్ట్రానిక్స్ అధినేత మస్తాన్ వలి క్రీడా కారిణి లకు భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ కోచింగ్ క్యాంప్ ఈనెల 28 వరకు జరుగుతుందని అనంతరం ఇదే నెలలో 29 నుండి 31 వరకు ప్రకాశం జిల్లా చేవెళ్లలో జరిగే 11 వ రాష్ట్ర స్థాయి పోటీలలో క్రీడా కారిణి లు పాల్గొంటారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ ఇన్నారెడ్డి, డాక్టర్ తేజ చంద్ర, ఎన్ఎస్పి పాఠశాల హెచ్ఎం సిహెచ్ వీరప్పయ్య లు క్రీడా కారిణి లను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పీ హై స్కూల్ పిడి ఆర్ రాధాకృష్ణమూర్తి, పీఈటీలు శ్రీను, గోపి, సంధ్య మరియు గుంటూరు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై. శ్రీనివాసరావు, ఈ. శివశంకర్, ఉపాధ్యాయులు వీరాంజనేయులు, ఏడి ఆర్ ఆంజనేయులు, పాల్గొన్నారు.

50వ షోరూమ్ ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్

విశాలాంధ్ర-గుంటూరు : స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ అయిన ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 షోరూమ్లు, సర్వీస్ సెంటర్లను దాటాలనే సంస్థ యొక్క ప్రతిష్టాత్మక దృష్టిని ఈ విస్తరణ నొక్కి చెబుతుందన్నారు. ఈ సంస్థ ఇటీవల విశాఖపట్నం మరియు గుంటూరు (ఆంధ్రప్రదేశ్), రాంచీ (జార?ండ్), జబల్పూర్ (మధ్యప్రదేశ్), అలీఘర్ మరియు ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్) పాలక్కాడ్ (కేరళ)లలో 15 రాష్ట్రాల్లో 37 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకుంటున్నారు. ఆధునిక భారతీయ రైడర్ల కోసం రూపొందించిన ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క తదుపరి తరం కమ్యూటర్ మోటార్ సైకిల్ అయిన రోర్ ఈ జెడ్, కొత్తగా ప్రారంభించిన రోర్ ఈ జెడ్ సిగ్మా కోసం బలమైన మార్కెట్ డిమాండ్ కారణంగా ఈ వేగవంతమైన విస్తరణ ముందుకు సాగుతోందన్నారు.

ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు సీఈవో మధుమిత అగ్రవాల్ మాట్లాడుతూ, భారతదేశంలో వెలుపల ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ యాజమాన్యం కోసం కొత్త బెంచ్‌మార్కులను ఏర్పాటు చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము.” అన్నారు.

విశాఖపట్నం షోరూమ్ ప్రారంభంతో, ఒబెన్ ఎలక్ట్రిక్ ఈ ఆర్థిక సంవత్సరం నాటికి 150ం అవుట్లెట్లబలమైన జాతీయ నెట్వర్క్ను నిర్మించాలనే తన లక్ష్యానికి దగ్గరగా వెళ్ళుతోంద%అ%న్నారు. ప్రతి షోరూమ్కు అంకితమైన సేవా కేంద్రాలు మరియు బలమైన కస్టమర్ మద్దతు ఉంటుందన్నారు. గణేష్ చతుర్థి పండుగ నెలను జరుపుకోవడానికి, ఒబెన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఖచ్చితంగా బంగారు నాణెం లభిస్తుం దన్నారు. ఈ ఆఫర్ 15 సెప్టెంబర్ వరకు చెల్లుబాటులో ఉంటుందన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవలో కూడా అగ్రగామిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అళ్లహరి, ఉల్లి గోపాల్, మల్లిక మరియు మల్లె ఈశ్వర్, జనసేన పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

పొన్నూరులో : పద్మవిభూషణ్ మెగాస్టార్ డాక్టర్ కొణిదెల చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మాదాసు అప్పారావు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి గుడి వద్ద చిరంజీవి పేరు మీద తమలపాకు పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు భారీ కేక్ కట్ చేసి చిరంజీవికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. సేవే లక్ష్యంలో భాగంగా పట్టణ శివారు 14వ వార్డులో తెనాలి ప్రభుత్వ వైద్యశాల సౌజన్యంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.

చిరంజీవి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి : మేకల

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: పద్మభూషణ్, మెగాస్టార్ చిరంజీవి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రవీంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం స్థానిక నాజ్ సెంటర్ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో లక్ష తమలపాకులతో పూజ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వారోత్సవాలు ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ నెల 15వ తేదీన ఆర్టీసీ కాలనీలో మొక్కలు నాటడం.. 16వ తేదీన పారిశుధ్య కార్మికులకు సన్మానం, 17న వృద్ధాశ్రమంలో అన్నదానం, 18న శ్రీషిర్డిసాయి దీనజనసేవ సమితి అంధుల పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం, పండ్లు పంపిణీ, 19న ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో బాలింతలకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ, 20న కళాకారులను సత్కరించి చిరంజీవి పురస్కారాలను అందజేయడం, 21న విద్యార్థులకు యూనిఫాం పంపిణీ, చివరిగా 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా లక్ష తమలపాకులతో ఆకు పూజ నిర్వహించినట్టు తెలిపారు. చిరంజీవి స్వయంకృషితో సినీరంగంలో అంచలంచెలుగా ఎదిగారని కొనియాడారు. ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంకు స్థాపించి ఎందరికో ప్రాణదాతగా నిలిచారని కొనియాడారు. కళారంగానికి, సమాజానికి చేసిన చేస్తున్న సేవలు అజరామరమన్నారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం చిరంజీవికి భారతరత్న అవార్డును ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో యుగంధర్ నాయుడు, పసుపులేటి రమణమూర్తి, తోట నాగేశ్వరావు, ఎర్ర గోపు జైదీప్, మొహమాటం రమేష్, తరుణ్, శ్రీకర్, గోపిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వృద్ధులను జాతి సంపదగా ప్రభు త్వాలు, సమాజం గుర్తించాలని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు సిరస పల్లి కృష్ణారావు అన్నారు. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపటానికి అవసరమైన చేయూత అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'వృద్ధులకు ప్రేమను పంచుదాం –జాతి సంపదగా గుర్తిద్దాం' అన్న అంశంపై ప్రత్యేక కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్సుగా పేరుపడిన వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ..సమాజమూ పునరంకితం అయ్యేందుకు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు అంతర్జాతీయ వృద్ధాప్య దినోత్సవాన్ని జరుపుతున్నాయన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారా నికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నం మాట్లాడుతూ ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరు విప్పని వృద్ధులు ఒక్క ఢిల్లీలోనే 92 శాతం మంది ఉంటారని హెల్పేజ్ ఇండియా అధ్యయనం తెలిపిందని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రవిబాబు, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రముఖ సినీ హీరో, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు శు క్రవారం తాడేపల్లి బైపాస్ రోడ్డు పూల మార్కెట్(72వ షాప్) ప్రజా కాపునాడు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా కాపు నాడు రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి అంజిబాబు మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అని నమ్మిన మెగాస్టార్ చిరంజీవి బ్లడ్, ఐ బ్యాంక్‌ను స్థాపించి ఎంతో మందికి రక్తదానం, నేత్రదానం చేస్తున్నారన్నారు. నాయకులు టంకసాల ఈశ్వర్ నాయుడు, పులిపు భాస్కర్ రావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగా ఫ్యామిలీ నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాడికొండ నాగేశ్వరావు, సారెపల్లి దుర్గారావు, పూడి రమణ, నక్కా నవీన్ రాజా, అడపా నరేష్, కేసి రెడ్డి మురళి, మొలబండి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి ప్రయాణం స్ఫూర్తిదాయకం: అశోక్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న మెగాస్టార్ చిరం జీవి ప్రయాణం స్ఫూర్తిదాయకం అని అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ అన్నారు. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి అందిస్తున్న విశిష్ట సేవలు, తెలుగు వారందరికీ గర్వకారణమని కొనియాడారు. చిరంజీవి జన్మదినం సందర్భంగా అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యుల ఆధ్వర్యంలో చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయనీ, గాయకులు, సంగీత విద్వాంసులు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని చిరంజీవి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా..ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అశోక్ మాట్లాడుతూ చిరంజీవి తన సినీ ప్రయాణం, ప్రజా జీవిత, సేవా కార్యక్రమాల్లో తన విశిష్టమైన ప్రస్థానంతో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో వి.నాగమల్లేశ్వరరావు, లక్ష్మీ, జగన్‌మోహనరావు, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి: నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి కోసం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్కదిద్దుకోవచ్చని అన్నారు. శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయని చెప్పారు. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మండల మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, పందిపాటి ఏసు ప్రసాద్, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, యేమినేని సుధాకర్, అన్నే నందకిషోర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెదకాకాని : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7 చెక్కులను రూ.9,08,300 మొత్తాన్ని పెదకాకాని మండలంలోని లబ్ధిదారులకు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని మండల టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.